
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
20
గురువారం 4 జనవరి 2018



సాగు నీటిని వృథా చేయొద్దు

- మంత్రి ఈటల రాజేందర్
- ఎల్ఎండీ నుంచి దిగువకు నీటి విడుదల

◆ తిమ్మాపూర్


8లో



నీటిని విడుదల చేస్తున్న మంత్రి ఈటల, జడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్యే గంగుల,



ఉద్యమ నేతలకు అండగా..



- త్వరలో నామినేటెడ్ పదవుల్లో నియామకం
- సమాచారం సేకరించిన ప్రభుత్వం
- నెల రోజుల్లో నిర్ణయం వెలువడే అవకాశం

అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచాయి.. కొత్తగా చేరిన వారికి అవకాశాలు లభించాయి.. ఉద్యమ కాలం నుంచి పార్టీని అంటిపెట్టుకున్న వారికి గుర్తింపు లభించడంలేదు.. ఇంకెంత కాలం వేచి చూడాలి అని అసంతృప్తితో ఉన్న నాయకులకు ఊరట కలిగించాలని టీఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోంది.. ఉద్యమం ప్రారంభం నుంచి, అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో క్రియాశీలకంగా ఉన్న వారి వివరాలను సేకరిస్తోంది.. ఇక నుంచి జరిగే పదవుల భర్తీలో తొలి నుంచి పార్టీలో ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనుంది.. జిల్లాలో ఉన్నవారికి రాష్ట్ర స్థాయిలోని పలు కమిటీల్లో డైరెక్టర్ పదవులు, జిల్లాస్థాయిలో కూడా పలు పదవుల్లో అవకాశం కల్పించనుంది..

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్

7లో



వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న మిషన్ భగీరథ పనులు



హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన బాధితులు (ఫైల్)

ఎందుకింత వివక్ష..

- జాతీయ రహదారి విస్తరణకు ఒకవైపే భూసేకరణ
- ఇళ్లు, పంట పొలాలు పోతున్నాయని రైతుల ఆవేదన
- ఆందోళనలో తాడికల్, సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామస్థులు

◆ హుజూరాబాద్

16లో

బస్టాండ్‌లో వ్యాపారుల ఇష్టారాజ్యం..

- అధిక ధరలతో ప్రయాణికుల నిలువు దోపిడీ
- టాస్క్‌ఫోర్స్ దాడుల్లో వెలుగు చూసిన అక్రమాలు

◆ కరీంనగర్ క్రైం

16లో



కరీంనగర్ బస్టాండ్‌లో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ సీఐ ఇ కిరణ్, తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి రత్నప్రభ

పంటల రక్షణకు పరికరం

పక్షుల బారి నుంచి పంటలను కాపాడాలన్న ఆలోచనతో మల్యాల మండలం రామన్నపేటకు చెందినకుంబోజి వేదాంతం ఓ పరికరం తయారు చేశాడు. కూలర్ ఫ్యాన్‌ను సైకిల్ రిమ్ము చక్రానికి బిగించి దాని చివర ఇనుప చువ్వ ఏర్పాటు చేశాడు. దాని కింద ఓ పల్లెం అమర్చాడు. గాలికి ఫ్యాన్X తిరుగుతుంటే చువ్వ కూడా తిరుగుతూ పల్లెంకు తాకడంతో శబ్ధం వస్తుంది. ఆ శబ్ధాలకు పక్షులు ఎగిరిపోతున్నాయి. పక్షుల నుంచి పంటకు రక్షణ దొరుకుతోంది.

- మల్యాల



తయారు చేసిన పరికరం

ప్రకృతి వ్యవసాయానికి బీజం

» పునర్జీవంలో దేశీయ విత్తనం » సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు » రూపొందిస్తున్న ఏవో యాదగిరి శ్రీనివాస్

స్ఫూర్తి



ఘనజీవమృత మిశ్రమంలో చల్లిన విత్తనాలు

రామగిరి,జనవరి 3 : విత్తనం.. వ్యవసాయానికి మూల ఆధారం. అనాదిగా రైతులు సొంత విత్తనానికే ప్రాధాన్యం కల్పిస్తూ వ్యవసాయం చేసేవారు. మెరుగైన కంకులను, కాయలను భద్రపరుస్తు విత్తనంగా వాడుకొనేవారు. పేడ ఎరువులు, దేశీయ విత్తన సంపత్తితో ప్రకృతి వనరులను వినియోగించేవారు. కాలక్రమేణ 5 వేల రకాల వరి జాతులు మరుగున పడ్డాయి. ప్రస్తుతం ఎరువులు, క్రిమిసంహారక మందులు విరివిగా వాడుతున్నారు. రసాయనిక ఎరువులు, వాతావరణ కాలుష్యంతో నేల సారం తగ్గుముఖం పడుతోంది. రసాయన పదార్థాలతో తయారైన దిగుబడితో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పరిష్కార మార్గాల అన్వేషణలో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారిస్తున్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో దేశీయ వరి వంగడాలను రూపొం దిస్తున్నాడు పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్.



◄ బర్మాబ్లాక్

దేశీయ విత్తన సాగు విధానం..

సేకరించిన దేశీయ విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేయాలి.వాటిని ఘనజీవామృతం, బూడిద కలిపి ఉంచిన ప్లాస్టిక్ ట్రేలలో అమర్చాలి. మూడు రోజుల పాటు కొద్దిగా నీళ్ళు చల్లాలి. మూడు రోజుల అనంతరం మొలకెత్తి నారుగా మారుతుంది. ప్రధాన నారు మడిలో ట్రేలను వరుసగా ఉంచి నీటి యాజమాన్యం చేయాలి. ప్రధాన నారుమడిలో ఉంచిన ట్రేలలోని మొలకలు (పేడ, గొవుమూత్రం) ఘన జీవామృతంతో బలమైన నారుగా నాటేందుకు మూడు వారాల్లోగానే సిద్ధమవుతుంది. సాగు చేసే ఇతర సాధారణ రకాలు అయితే నాటేందుకు నాలుగు లేదా ఐదు వారాల సమయం పడుతుంది.

నాటే విధాన ప్రక్రియ..

సిద్ధమైన నారును జంబు చేసిన పొలంలో వరుసలలో పది అంగుళాల దూరంగా నాటాలి. అనంతరం ప్రతి పదిహేను రోజులకు ఒక సారి ద్రవ జీవామృతం సాగు నీటి ద్వారా పారించాలి. పదిహేను రోజుల కాలవ్యవధిలో పాలకొడిసే ఆకులను ఎకరానికి 40 కిలోలు చొప్పున వరుస మధ్యలో చల్లుకోవాలి. దీని వల్ల పెరిగే నారుకు సేంద్రియ పదార్థం అందుతూ కీటకనాశినిగా ఉపయోగంలో ఉంటుంది. ద్రవ జీవామృతాన్ని 5 శాతంగా ప్రతి నెలకు ఒక సారి పిచికారి చేయాలి.



దేశీయ వరి వంగడాల ప్రత్యేకతలు

- **మాపీలై సాంబా:** యుక్తవయస్సు వారికి ఇది సంజీవినిగా పనిచేస్తోంది, వీర్యవృద్ధికి పౌష్ఠికాహారంగా పనిచేస్తోంది.
- **కులకార్:** మహిళల్లో సులభ ప్రసవంతోపాటు పిండం ఎదుగుదలకు దోహదపడుతుంది.
- **పుంగార్:** పుట్టిన శిశువుకు పౌష్ఠికాహారంతో కూడిన తల్లికి పాలను వృద్ధికి ఉపయోగపడుతుంది.
- **బహురూపి:** సంతానం లేని దంపతులకు సంజీవినిగా పనిచేస్తుంది. మగ, ఆడలో గర్భధారణ వైఫల్యాలను హరిస్తు సంతానం కల్గించేందుకు కావాల్సిన పోషకాలను అందిస్తుంది.
- **బేళనాళ:** మనిషికి నిత్య జీవితంలో కావాల్సిన పోషకాలను అందించేందుకు శరీరంలో ఆమ్లాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది. ప్రతి రోజుకు అవసరమయ్యే సహజ ఆమ్లాలను అందిస్తుంది.
- **నవారా:** మధుమేహంతో బాధపడుతున్న వారికి నవారా బియ్యం ఓ దివ్య ఔషధంగా పనిచేస్తోంది.షుగర్‌తో బాధపడుతున్నఏ వయస్సు వారైన రోజు రాత్రి పూట భోజనం చేసినట్లైయితే నియంత్రణలో ఉంటుంది. షుగర్‌వ్యాధి లేని వారు సైతం బియ్యం వాడవచ్చు.
- **బర్మాబ్లాక్:** మానవుని శరీరంలో ఏర్పడే వ్యాధులను నియంత్రించడంలో యాంటిబయోటిక్‌గా పనిచేస్తోంది.

దేశీయ వ్యవసాయ విత్తనోత్పత్తి ప్రేమికుడు

దేశీయ వ్యవసాయ విత్తనోత్పత్తి ప్రేమికుడుగా మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్ గుర్తింపు తెచ్చుకున్నాడు. వ్యవసాయంపై ఏర్పడిన మక్కువ అతన్ని వ్యవసాయ విద్య వైపు మళ్లించింది. జగిత్యాలలోని పొలాసలో డిప్లామా పూర్తి చేసి వ్యవసాయ విస్తరణ అధికారిగా ఉద్యోగం సంపాదించారు. ఖాళీ సమయాల్లో వ్యవసాయ క్షేత్రంలో దేశీయ వరి సాగు చేపట్టాడు. రైతులకు దేశీయ వ్యవసాయ విధానాలను పరిచయం చేస్తూ ఆదర్శంగా నిలిచాడు. సేంద్రియ ఎరువుల ప్రాధాన్యతను రైతులకు పరిచయం చేశాడు. గ్రామంలో రెండెకరాల్లో దేశీయ విత్తనోత్పత్తి ప్రారంభించి పలువురి ప్రశంసలందుకున్నాడు. పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయ విధానం శ్రీనివాస్‌ను ఆకర్షించాయి. దేశీయ వరి రకాల ఉత్పత్తికి కృషి చేసినందుకు రైతు నేస్తం ఫౌండేషన్ ఉగాది పురస్కారాల్లో బాగంగా ఉత్తమ రైతుగా శ్రీనివాస్‌ను సన్మానించింది.

విత్తన వరిసాగులో ప్రయోగం

» ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి » సమగ్ర సస్యరక్షణ చర్యలతోనే సాధ్యం

» జగిత్యాల జిల్లా ఉత్తమ రైతు వెల్మ మాధవరెడ్డి

పరిచయం



ఉత్తమ రైతుగా ఎంపికైన మాధవరెడ్డిని సన్మానిస్తున్న మంత్రులు

జగిత్యాల అగ్రికల్చర్, జనవరి 3 : వరిసాగులో ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి సాధించి ఉత్తమ రైతుగా నిలిచాడు. అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రశంసలు పొందాడు. జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వెల్మ మాధవరెడ్డి సాధారణ వరి సాగుకు భిన్నంగా విత్తన వరి సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నాడు. అధికారులు జిల్లా ఉత్తమ రైతుగా ఎంపిక చేయడంతో ఇటీవలే హైదరబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అవార్డు అందుకున్నాడు.

మినీకిట్స్‌తో సాగు :

పొలాస వ్యవసాయ పరిశోధన స్థానంలో కొత్తగా వృద్ధి చేసిన జేజీఎల్-24423 అనే వరి రకం మినీకిట్స్ రెండు ప్యాకెట్ల ఎకరం భూమిలో సాగుచేశాడు. శాస్త్ర వేత్త సూచనలు పాటించి మంచి దిగుబడి సాధించాడు. అదే విత్తనాన్ని మళ్లీ 4 ఎకరాల్లో సాగు చేశాడు. గొర్రె ఎరువు, పశువుల పేడ పొలంలో వేశాడు. సాధారణ కలుపు నివారణ చర్యలు, తెగుళ్ల రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకున్నాడు. ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి సాధించాడు. మాధవరెడ్డి వద్ద గల వరి విత్తనాలను లక్ష్మీపూర్ సొసైటీ సభ్యులు కొనుగోలు చేసి వాటిని మరింత శుద్ధి చేసి మిగితా రైతులకు విక్రయించి ఆర్థికంగా లాభం పొందారు. మాధవరెడ్డి వద్ద వరి విత్తనాలను జిల్లాలోని ఇతర ప్రాంతాల రైతులు కూడా తీసుకెళ్తున్నారు. సాగు పద్ధతులు, ఆయన సాధించిన దిగుబడులను చూసిన అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు. ఎంపిక చేసుకునే విత్తనం నాణ్యతగా ఉంటే దిగుబడి బాగా వస్తుందని మాధవరెడ్డి తెలిపారు. వాణిజ్య పంట పసుపుతో పాటు వేసవిలో టామాట సాగు చేసి మంచి దిగుబడులు సాధిస్తున్నాడు.



నాటు వేసేందుకు వరి నారును తీసుకెళ్తున్న మాధవరెడ్డి

87 మంది మందుబాబులకు జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, జనవరి 3: మద్యం తాగి వాహనాలు నడిపిన కేసుల్లో 87 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ బుధవారం జిల్లాలోని వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పునిచ్చారు. ఇందులో 21 మందికి జైలుశిక్ష, జరిమానా విధించగా మరో 66 మందికి జరిమానా విధించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంటకు చెందిన పున్నంచారి, కనగర్తికి చెందిన బచ్చలి కొంరయ్యలకు మూడురోజులు, వరంగల్ జిల్లా నర్మెట్టకు చెందిన బూక్యా బాలుకు నాలుగు, గణేశ్‌నగర్‌కు చెందిన పొన్నాజు రమేశ్, మడిపల్లికి చెందిన చిదురు సదనందం, జయ్యారంకు చెందిన మురుకుంట్ల తిరుపతి, కట్టరాంపూర్‌కు చెందిన నాగుల దేవరాజు, మెదక్ జిల్లా తోగుటకు చెందిన సింధు సహదేవ్, శివగని యాదగిరి, కొండపల్కలకు చెందిన నల్లగొండ రాజులకు రెండు రోజులు, పులి అజయ్‌కి మూడు రోజులు, మామిడాలపల్లికి చెందిన కాసర్ల వెంకటేశ్‌కు ఒక రోజు, మాదాపూర్‌కు చెందిన మార్గం సాగర్, పొత్తూరుకు చెందిన పుట్ట కుమార్, నగునూరుకు చెందిన బసవల్లి రాజు, సుభాష్‌నగర్‌కు చెందిన పుత్తం నోవా, హస్నాబాద్ పొట్లపల్లికి చెందిన నిమ్మల ఆనంద్, దేశయ్యపల్లికి చెందిన కాంపల్లి రఘు, ఎల్‌ఎండీకి చెందిన గుంటి శ్రీధర్, నగునూరుకు చెందిన నాగిని రాజేష్‌ఖన్నా, సుల్తానాబాద్ మండలం నారాయణపూర్‌కు చెందిన ఊర రఘులకు రెండు రోజులకు జైలుశిక్ష, జరిమానా విధించారు. 87 మందికి 1,21,900 రూపాయ జరిమాన విధించారు.

శతాధిక వృద్ధురాలి మృతి

హుజూరాబాద్ రూరల్, జనవరి 3: మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి వెంకమ్మ (108) అనే శతాధిక వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. వారం రోజుల నుంచి చలితీవ్రత ఎక్కువగా ఉండడంతో అనారోగ్యానికి గురై వెంకమ్మ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతురాలికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

దివాళా దిశగా..

- భారీగా నష్టపోతున్న వ్యాపారులు
- నష్టాల నుంచి తప్పించుకునేందుకు అక్రమ మార్గాల వైపు దృష్టి


గోదాముల్లో దిగుమతి చేస్తున్న పత్తి

జమ్మికుంట, జనవరి 3: ఉత్తర తెలంగాణలోనే అతి పెద్ద వ్యాపార కేంద్రంగా పేరుపొందిన జమ్మికుంటలో వ్యాపారం దివాళా స్థితికి చేరుకుంది. ఇప్పటికే సుమారు 20మంది వ్యాపారులు పూర్తిగా పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయారు. బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయలు లోన్లు తీసుకోవడం, వ్యాపారం దివాళ తీశాక చేతులెత్తయడం పరిపాటిగా మారింది. వారి మిల్లులు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలు, ఇతర ఆస్తులు అన్ని వేలం వేసిన తీసుకున్న రుణం వడ్డీ కిందికి సరిపోవడం లేదు. జమ్మికుంట వ్యాపారులు చుట్టూ వంద గ్రామాల రైతులకు పెట్టుబడుల కోసం డబ్బులు ఇచ్చేవారు. వారి మిల్లుల్లో వందలాది మంది కార్మికులు ఉపాధి పొందారు. కొంత మందికి వ్యాపారంలో అనుకోకుండా వచ్చిన నష్టం, మరి కొందరు మహా నగరాల్లో జల్సాలు, జూదాలు, ఇంకొందరు అవగాహన లోపంలో వ్యాపారులు చేసి నిండా మునిగారు. వ్యాపారంలో నిండా మునిగిన వ్యాపారులు ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇటీవల ఆయిల్ మిల్ వ్యాపారి దివాళ తీశాడు. అతడే భూపాలపల్లిలో నోట్ల మార్పిడి చేస్తూ పోలీసులకు చిక్కాడు.

● బ్యాంక్‌కు టోకరా వేయబోయి..

జమ్మికుంటకు చెందిన ప్రముఖ వ్యాపారి సురేష్ కోట్లల్లో దివాళ తీశాడు. జమ్మికుంటలో సదరు వ్యాపారిది పెద్ద అడ్తీ దుకాణం. కొద్దీ నెలల క్రితమే సురేష్ జమ్మికుంట విడిచి వెళ్ళిపోయాడు. అతనితోపాటు శ్రావణ్‌కుమార్, సంపత్‌కుమార్, శ్యాంసుందర్ హైద్రాబాద్‌కు చెందిన నలుగురుతో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. బెంగుళూరుకు చెందిన ఓ ప్రముఖ కంపెనీ పేరిట చెక్ సృష్టించారు. ఆ చెక్‌తో ఎనిమిది కోట్ల రూపాయలు డ్రా చేసేందుకు గత నెల హైదరాబాద్‌లోని ఐసీఐసీఐ బ్యాంక్‌కు వెళ్లారు. అనుమానం వచ్చిన బ్యాంక్ మేనేజర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అడ్డంగా దొరికిపోయారు.

● 20 రోజుల క్రితం మరో వ్యాపారి మిస్సింగ్

జమ్మికుంట పట్టణంలో తాజాగా మరో వ్యాపారి దివాళా తీశాడు. 20 రోజుల క్రితం అతని భార్య తన భర్త కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు అతడి ఆచూకి గుర్తించలేకపోయారు.

అనుమానితులను ప్రశ్నించాలి: సీపీ

- కార్డన్‌సెర్చ్‌లో 36 వాహనాలు స్వాధీనం
- గుట్కా, గడువు ముగిసిన వంటనూనె, చాక్లెట్ల పట్టివేత


కాలనీవాసులనుద్దేశించి మాట్లాడుతున్న సీపీ

కరీంనగర్ క్రైం, జనవరి 3: కొత్త వ్యక్తులు తారసపడినా, అనుమానితులు కాలనీలో తిరుగుతున్నా వెంటనే వారిని స్థానికులు ప్రశ్నించి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి నిర్ధారించుకోవాలని కరీంనగర్ పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి అన్నారు. ప్రజలు వారు నివసించే ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. కరీంనగర్ శివారులోని సుభాష్‌నగర్ ప్రాంతంలో బుధవారం ఉదయం 5గంటల నుంచి 8గంటల వరకు పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సుభాష్‌నగర్‌లోని అనుమానిత ప్రదేశాలు, ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈసోదాల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 32 ద్విచక్రవాహనాలు, నాలుగు ఆటోలతోపాటు నిషేధిత గుట్కా, గడువుమీరిన చాక్లెట్, వంటనూనెలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులనుద్దేశించి సీపీ మాట్లాడుతూ కార్డన్‌సెర్చ్ నిర్వహణలో ఎలాంటి అక్రమకార్యకలాపాలు వెలుగులోకి రాకపోవడం ఆహ్వానించదగిన పరిణామమన్నారు. బాధితులు ఎవరైనా నేరుగా పోలీసు ఠాణాలకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా పోలీసుశాఖ హాక్‌ఐ ఆప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రస్తుతం ఒక వ్యక్తి ఇంటి నుంచి బయలుదేరి తన గమ్యస్థానం వరకు వెళ్ళే క్రమంలో నాలుగు సీసీ కెమెరాలలో ఆ వ్యక్తి నిక్షిప్తం అవుతున్నాడని, దీనిని 40 కెమెరాలకు పెంచే విధంగా చేస్తున్న ప్రయత్నానికి ప్రజల సహకారం అవసరమన్నారు.

నేనుసైతంలో 12 సీసీ కెమెరాల ఏర్పాటు

నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సుభాష్‌నగర్‌లో 12 సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సన్నద్ధమైన స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ దవుద రాములు, మల్లేశ్‌గౌడ్, వెంకట్ రంగు, రాజ్‌కుమార్, కొమురయ్య, రాజునాయక్, రంగు శ్రీనివాస్‌లను పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ, సీఐలు విజయ్‌కుమార్, మహేష్‌గౌడ్, తుల శ్రీనివాసరావు, కిరణ్, ఆర్ఐలు జానీమియా, మల్లేశంలతోపాటు వివిధ విభాగాలకు చెందిన 200 మంది పోలీసులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్(టీఎస్) ఆధ్వర్యంలో ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

టవర్‌సర్కిల్, జనవరి 3: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్(టీఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాదాసి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో జరుగగా ముఖ్య అతిథిగా సంఘం జిల్లా ఇన్ చార్జి గాజుల సాంబయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలకు ఇచ్చిన హామీల ప్రకారం ఎస్సీల వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేశారు. నాడు బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని పలు సభల్లో నాడు కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు, సుష్మాస్వరాజ్, దత్తాత్రేయ నాయకులు ఉద్ఘాటించారు. ఈ నెల 5,6 తేదీల్లో నాగార్జునసాగర్‌లో జరిగే రాజకీయశిక్షణ తరగతుల్లో భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటించి తద్వారా ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో నా యకులు కోడె పాక సారంగం మాదిగ, లింగంపెల్లి బాబు, భద్రకంటి చంద్రయ్య, దేవునూరి ఇస్సాక్, తునికి వసంత్, గాలిపెల్లి కెంకన్న, ఆరెపల్లి వెంకటేశ్, మంద భాస్కర్, సుకె సంపత్, రేణికుంట్ల కుమార్, కొత్తూరి లక్ష్మణ్, ఎల్కపెల్లి రాజేందర్, ఎల్కపెల్లి కుమార్, కొలుగూరి శ్రీనివాస్, దొడ్డె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజుకు చేరిన దీక్షలు

కరీంనగర్‌లోని కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి రెండోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్ రావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, రమేశ్, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు శంకర్, దళిత సంఘాల రాష్ట్రనాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: వీరశైవలింగాయత్, లింగబలిజ సంఘం జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం సుభాష్‌నగర్‌లోని వీరశైవలింగాయత్ శివాలయంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్, బాకం సంతోష్, నాయకులు అనిల్, శివకుమార్, గౌతంరాజ్, రాజేంద్రప్రసాద్, కరుణాకర్, సంతోష్, రాజేందర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న క్యాలెండర్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

గణేశ్‌నగర్, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పద్మనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలువురు మహిళా ఉపాధ్యాయురాలు ఆర్ శోభారాణి, ఆర్ సుధారాణి, ఎస్ రవీందర్ కౌర్‌లకు బుధవారం ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేష్‌గౌడ్ సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ హెచ్ఎం షెక్‌ఖాన్, డ్రాయింగ్ టీచర్ కె సుధాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజులత, గీత జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుల కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీబాయిపూలే చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న రవీందర్ రెడ్డి

● బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కనపల్లి గణేశ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగురం రమేశ్, దూడం లచ్చన్న, సుధాకర్, పాటకుల భూమయ్య, బొగ్గు మల్లేశం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం పార్లమెంట్ నియోజకవర్గం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి అధ్యక్షుడు బ్రహ్మచారి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూన శోభారాణి, నాయకులు కె మల్లవ్వ, కె అంజలి, భాగ్య లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

● పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో...

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫిలింభవన్‌లో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా కరీంనగర్ ఆర్‌జెడి సుహాసిని హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూపాక శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

● బీఎస్పీ ఆధ్వర్యంలో...

బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, కొండ పోషన్న, గణేశ్, రమేశ్, అజయ్, వెంకటేశ్, తదతరులు పాల్గొన్నారు.

● డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో...

సావిత్రిబాయిపూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించాలని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమసాహెబ్ అన్నారు. సావిత్రిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

●బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో...

దేశం గర్వించదగ్గ మహోన్నతమైన ఆదర్శ విప్లవ మూర్తి సావిత్రి పూలే అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ జడ్పీటీసీ కూన శోభారాణి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కిన్నెర మల్లవ్వ, కొట్టె అంజలి, భాగ్యలక్ష్మి, అరుణ, లత తదితరులు పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కాల్వ నర్సయ్య యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పైడిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రీజియన్‌కార్యదర్శి రాజయ్య, చైర్మన్ శంకరయ్య, కుమార్, గంగయ్య, లక్ష్మయ్య, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

● ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఉర్దూ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందగణే శ్, రాకేష్, శ్రీకాంత్, విజేత, సోని, శివాని, అరవింద్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

● టీమాస్ ఫోరంలో...

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని 3వ తేదీన ప్రకటించాలని టీమాస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు జి నాగయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి సత్యం, వహీం అహ్మద్, రాజయ్య, బీమాసాహెబ్, టి సురేష్, తిరుపతినాయక్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు. బీసీ ఫౌండేషన్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగరాజు, ప్రసాద్, శంకర్ పటేల్, నరేందర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేశ్, రాజు, సాయికృష్ణ, సాహితి, తదితరులు పాల్గొన్నారు.

● గ్రంథాలయంలో ...

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం దేశ తొలి ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి హాజరై సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఎండీ ఫహద్, డీపీబీ మెంబర్ భూక్య తిరుపతి నాయక్, నోముల మహేందర్ రెడ్డి, రవితేజ, శ్రావణ్, సిబ్బంది సరిత, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

● జ్యోతినగర్‌లో...

కరీంనగర్ టౌన్, జనవరి 3: జ్యోతినగర్‌లో సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి 46వ డివిజన్ కార్పొరేటర్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు విజయ పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయురాళ్లు, స్థానికులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

మతోన్మాద శక్తుల దిష్టిబొమ్మ దహనం

గణేశ్‌నగర్, జనవరి 3: దేశంలో శృతిమించిన మతోన్మాదశక్తుల ఆగడాలు ఉగ్రవాద చర్యలను తలపిస్తున్నాయని తెలంగాణ దళిత ముస్లిం యునైటెడ్ ఫెడరేషన్ నాయకులు విమర్శించారు. బుధవారం ఫెడరేషన్ అధ్యక్షుడు మెండి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో మతోన్మాదశక్తుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం దళిత, ముస్లిం, మహిళలపై అణచివేత, వివక్ష, అఘాయిత్యాలు, హింస రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి వసీం అహ్మద్, కార్యదర్శి జక్కనపల్లి గణేశ్, నాయకులు బాబుభాయ్, వసీం అహ్మద్, నూతన్‌ప్రసాద్, ఎంఏ జమీల్, మగ్దూం అలీ, సిరాజ్, మాల మహర్ సామాజిక ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యవర్గసభ్యులు షేక్ సలీం, లడ్డు, శంకర్, బోని, టింకు, హరి, రమేశ్, అరవింద్, శివ, బిట్టు, పృథ్వి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు

తెలంగాణ మాలమహానాడు ఆధ్వర్యంలో మౌన దీక్ష

కరీంనగర్ టౌన్, జనవరి 3: మహారాష్ట్ర భీంకోరెగావ్ పూణేలో దళిత బహుజనులపై ఆర్ఎస్ఎస్, అనుబంధ సంస్థల దాడులను నిరసిస్తూ తెలంగాణ మాలమహానాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై దాడి యావత్ జాతికే అవమానమని, ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లల కనకరాజు, నాయకులు శ్రీనివాస్, గోపాల భూషన్‌రావు, బొగ్గు మల్లేశం, గంటల రేణుక, శీలం పుష్పలత, ఎనమల్ల మంజుల,ఆశ విజయ, తుమ్మల సుమిత్ర, జక్కుల లలిత, పటాకుల భూమన్న, జక్కనపల్లి గణేశ్, మేడి మహేశ్, మొగురం రమేశ్, దండి రవీందర్, మద్దునాల రవీందర్, మండిగం మాణిణ్యరావు,గాగుల ఉమా మహేశ్వరి, కుతాడి శివరాజ్, ఇరుకుల్ల యాదగిరి, నల్లాల ప్రేంకుమార్, తలారి సుధాకర్, ఉలి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



దళిత సంఘాల నాయకుల నిరసన

మిగులు విద్యుత్ ఘనత టీఆర్ఎస్‌ది కాదు

» టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నూజెట్టి వాణి

కరీంనగర్ టౌన్, జనవరి 3: రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిది ఎంత మాత్రం కాదని అది కేంద్ర ప్రభుత్వానిదేనని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నూజెట్టి వాణి అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్‌ను మిగులు తమ ఘనతగా టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక యూనిట్‌ను కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదన్నారు. ఆర్భాటాలతో ప్రజాధనాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తునదుర్వినియోగం చేస్తోందని వాణి ఆరోపించారు. తెలంగాణలో కోతలు లేని విద్యుత్‌కు కారణం కేంద్రం ప్రభుత్వం నార్త్, సౌత్‌గ్రిడ్‌ను అనుసంధానం చేయడం వల్ల సాధ్య పడింది తప్ప టీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడాన్ని తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తోందన్నారు. అయితే రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదన్నారు. వాస్తవానికి ఉదయం ఆరు గంటలు, సాయంత్రం ఆరు గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తే సరిపోతుందని ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు పెరిగే అవకాశం ఉంటుందని, తద్వారా విద్యుత్ వినియోగదారులకు, పారిశ్రామిక రంగాలపై భారం పడుతుందని వాణి ఆందోళనవ్యక్తం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడంలో గిట్టుబాట ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం హామీఇచ్చిన విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బు రైతుల ఖాతాలో జమ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నగర శాఖ అధ్యక్షుడు కల్యాడపు ఆగయ్య తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు గాజె రమేశ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సందబోయిన రాజేశం, నగర ఉపాధ్యక్షుడు ఎస్‌కె సలీం, సాయిల్ల రాజమల్లయ్య, కార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్, ప్రచార కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు దేశ నరేందర్ దత్తు, ఇల్లందుల నర్సయ్య, శ్రీనివాస్, మార్కు తిరుపతి, మేకల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నూజెట్టి వాణి

‘24 గంటల విద్యుత్‌తోనే సమస్యల తీరవు’

కరీంనగర్ అర్బన్, జనవరి 3 : రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాతోనే సమస్యలన్నీ తీరవని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల కష్టాలన్నీ తీరిపోయి సంతోషంతో ఉన్నట్లు కరీంనగర్ కార్పొరేటర్ వై సునీల్‌రావు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కార్పొరేటర్‌గా ఉన్న సునీల్‌రావు పట్టణంలోని తన డివిజన్ పనులు సక్రమంగా చేసుకుంటే మంచిదని రాష్ట్రస్థాయి నాయకులపై మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు. నోటికి వచ్చింది మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు.

విద్యానగర్‌లో చోరీ

కరీంనగర్ క్రైం, జనవరి 3 : కరీంనగర్ విద్యానగర్ ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఒక ఇంటిలో గుర్తుతెలియని దొంగలు చొరబడి బట్టలు, ఇతర సామగ్రి, బంగారం ఎత్తుకుపోయారని ఇంటి యజమాని డాక్టర్ మల్లికార్జున్ తెలిపారు. డిసెంబర్ 29న ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లిన మల్లికార్జున్ బుధవారం వచ్చి చూసేసరికి ఇంటిలోని బీరువా తెరచి ఉంది. పోలీసులు సంఘటనాస్థలంలో విచారణ జరిపారు.

ఉపాధ్యాయ పండిత పరిషత్ -2018 క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్, జనవరి 3: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్-2018 క్యాలెండర్‌ను ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని శ్రీవైష్ణవి జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దేవరం పవన్‌ప్రసాద్‌శర్మ, నాగుల భిక్షపతి, జంపాల సారంగం, దాసరి తిరుపతయ్య, బత్తిని వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగు మహిపాల్‌రెడ్డి, వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాముల కుమార్, బైరి మనోహర్, మాడ్గుల ఫ్రాన్సిస్, ముసా రవీందర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్, ప్రకాశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మీ దీవెనలతోనే ఇంతంటి వారమయ్యాం

- రైతుల కోసం వాగు ఎండకుండా చూస్తాం
- రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్


రామకృష్ణాపూర్‌లో వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ

వీణవంక, జనవరి 3: మీ దీవెనలతోనే ఇంతటి వారమయ్యామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం, చెక్‌డ్యాంల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మండలంలోని గంగారం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన, గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎల్బాక గ్రామంలో రెడ్డి సంఘ భవనానికి భూమి పూజ చేశారు. మండలంలోని రామక్రిష్టాపూర్ గ్రామంలోని రూ.2కోట్లతో నిర్మించినా చెక్‌డ్యాం, రూ.4కోట్లతో నిధులతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. లస్మక్కపల్లి గ్రామంలో రూ.2కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాంతో పాటు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జల్లా పరిషత్ పాఠశాలలో ఆటస్థలంలో ఏర్పాటు సమావేశంలో ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ దేశంలోనే రైతులకు 24 గంటల పాటు కరెంటు ఇచ్చినా రైతు ప్రభుత్వం టీఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. అనంతరం మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ గడిచిన 15సంవత్సరాలుగా తనను గెలుపించుకువస్తున్న ప్రజలకు నేను ఎంత చేసినా రుణం తీర్చుకోలేనన్నారు. వీణవంక మండలాన్ని కరువు లేని మండలంగా తీర్చిదిద్దుతానని, అలాగే రైతుల కోసం ఎస్సారెస్పీ కాలువ ద్వారా చెక్‌డ్యాంలను నీటితో నింపుతానన్నారు. అంతకు ముందు సాంస్కృతిక కళాబృందంచే కోలాట నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ మాడ సాధవారెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొర్రె రాజమౌళి, సర్పంచ్‌లు చినాల ఐలయ్య, పుల్లూరి కుమార్, ఎంపీటీసీ గెల్లు లక్ష్మీ-మల్లయ్య, నాయకులు గౌతంరెడ్డి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి, నారాయణ, తిరుపతిగౌడ్, బాలకిషన్‌రావు, మర్రి స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

2 సూపర్‌లక్జరీ బస్సులు ప్రారంభించిన మంత్రి

జమ్మికుంట, జనవరి 3: హైద్రాబాద్ లాంటి మహా నగరాలకు ప్రజల రవాణ సౌకర్యార్థం సూపర్ లక్జరీ బస్సులు ఏర్పాటు చేసినట్లు మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రెండు నూతన సూపర్ లక్జరీ బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సు స్టీరింగ్ పట్టుకొని స్టార్ట్ చేసి ముందుకు కదిలించారు. అనంతరం మాట్లాడుతూ రెండు సూపర్ లక్జరీ బస్సులు జమ్మికుంట నుంచి హైద్రాబాద్‌కు నిత్యం మూడు ట్రిప్పులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కోటి ఎకరాల సాగు నీరు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి కేసిఆర్ కల అన్నారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ పోడేటి రామస్వామి, మార్కెట్ చైర్మన్ పింగిలి రమేష్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, ఆర్టీసీ రిజనల్ మేనేజర్ చంద్రశేఖర్, హుజూరాబాద్ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, డీవీఎం రవి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘పార్టీలకతీతంగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి’

సైదాపూర్, జనవరి 3: సర్పంచ్ ఎన్నికలను పాత పద్ధతిలోనే పార్టీలకతీతంగా నిర్వహించాలని టీపీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామం ఎంత ప్రతిష్టంగా ఉంటే దేశం అంత ప్రతిష్టంగా ఉంటుందని, గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌ను ప్రజలే ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నారు. దీంతో గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గ యూత్ నాయకుడు మునిగంటి సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, నాయకులు పంతంగి రవి, రాకేష్, రాజబాబు, సందీప్, మాడెపు రాహుల్, గూళ్ల సురేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను మంత్రి, ఎంపీ పరామర్శ

వీణవంక, జనవరి 3: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ గంగాడి సౌజన్య తండ్రి మాజీ ఉప సర్పంచ్ కోమల్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మంత్రి ఈటల రాజేందర్, కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌లు పరామర్శించారు. అనంతరం వీణవంకలో ఉపాధ్యాయుడు దాసరపు ప్రసాద్ అనారోగ్యానికి గురి కాగా ఆయనను పరామర్శించారు. ఎల్బాక, చల్లూరు గ్రామంలో ఇటీవలి మృతుల కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు గొర్రె రాజమౌళి, సింగిల్ విండో చైర్మన్ మాడ సాధవారెడ్డి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష

ఇల్లందకుంట, జనవరి 3: ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీశ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధి పనులపై ఆలయ కమిటీ చైర్మన్ ఎక్కటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మానం చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు శ్రీమన్నారాయణ, పంజాల సంతోష్‌గౌడ్, రవిందర్, శ్రీలత, విష్ణుమూర్తి, శంకర్‌రెడ్డి, రవి, అరవింద్, ఈవో సులోచనలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నాయకుల ఆర్థిక సాయం

జమ్మికుంట రూరల్, జనవరి 3: మండలంలోని మాచనపల్లికి చెందిన సముద్రాల చందు అనే యువకుడు హైద్రాబాద్ తెలుగు మహా సభల్లో ఏర్పాటు చేసిన బెలున్ పేలి తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ గత నెల 28న మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం మంత్రి ఈటల రాజేందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా మోత్కులగూడెంకు చెందిన మాజీ ఎంపీటీసీ ఏబూషి ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందగా, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జమ్మికుంట రూరల్ : మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి తండ్రి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు జిల్లెల తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేష్, సాయిని రవి, ఒల్లాల శ్రీనివాస్, వేయిగండ్ల అశోక్, రాకేష్ తదితరులున్నారు.

‘మహిళలు సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి’

- సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు


నివాళులర్పిస్తున్న ఈటల జమున

హుజూరాబాద్ టౌన్, జనవరి 3: నేటితరం మహిళలు సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున అన్నారు. బుధవారం పట్టణంలోని జ్యోతిభాపూలే చౌరస్తాలో స్వేరో ఇంటర్నేషనల్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే 187వ జయంతి, జ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని పలు పాఠశాలల్లోని మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, జేఏసీ చైర్మన్ ఆవునూరి సమ్మయ్య, హన్మంత్‌గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాంపెల్లి సమ్మయ్య, టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్: మండలంలోని కందుగులలో సర్పంచ్ ఇమ్మడి సుగుణ-ఎల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిభాయిపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు పద్మ, స్వరూప, అంగన్‌వాడీ కార్యకర్తలు రజిత, ఆశాకార్యకర్తలు స్వరూప, స్వప్న, నాయకులు చిట్యాల మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, శీలం కుమార్, కృష్ణారెడ్డి, కనుకరాజం, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జమ్మికుంట రూరల్: పట్టణంలోని గీతా మందిర్‌లో నిర్వహించిన జయంతి వేడుకలకు మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని న్యూమిలీనియం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో టీజేఏసీ ఆధ్వర్యంలో, చాణక్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ పింగిలి రమేష్. టీయూటీఎఫ్ అధ్యక్షుడు దబ్బెట రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి లక్ష్మన్‌దాస్, అనుమాస రాజేందర్, మారపల్లి భిక్షపతి, కోడిగూటి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఉపాధ్యాయురాలు జమునను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు అంకూస్, కొంరెల్లి, రాజమౌళి, తిరుపతిరెడ్డి, మల్లికార్జున్, సంపత్ పాల్గొన్నారు.

[redacted] వార్తలు

నేడు మంత్రి పర్యటన

హుజూరాబాద్, జనవరి 3: నేడు మండలంలోని పెద్దపాపయ్యపల్లెలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ఈటల రాజేందర్ బుధవారం ప్రారంభించనున్నారు. రాంపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఇల్లందకుంట మండలం బుజునూరు, శ్రీరాములపల్లె, చిన్నకోమటిపల్లి, జమ్మికుంట మండలం విలాసాగర్, కమలాపూర్ మండలం గూడూరులో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు టీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీడీ

హుజూరాబాద్ టౌన్, జనవరి 3: పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ పెర్క యాదయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వార్డెన్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా దొంత సుధాకర్



సైదాపూర్, జనవరి 3: కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా వెన్కేపల్లి సర్పంచ్ దొంత సుధాకర్‌ను నియమిస్తూ బుధవారం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి రవి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాలపై అవగాహన

సైదాపూర్, జనవరి 3: మండలంలోని జాగీర్‌పల్లిలో హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్ సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తుడు కంకనాల సమ్మిరెడ్డి సీసీ కెమెరాలకు రూ.15వేల విరాళాన్ని అందజేశాడు. కార్యక్రమంలో ఎస్ఐ నూతి శ్రీధర్, సర్పంచ్ తొంట రవీందర్, మాజీ ఎంపీపీ కామిని వీరేశం, ఉపసర్పంచ్ బొల్లవేని శంకర్, మాజీ ఉపసర్పంచ్ ఈరల్ల గట్టయ్య పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సైదాపూర్, జనవరి 3: మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. గురుస్వాములు కేతిరి వెంకటరమణారెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, కన్నె స్వామి గుండారపు ప్రశాంత్ పాల్గొన్నారు.

సెవెన్‌హిల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ మళ్లింపు

కరీంనగర్ క్రైం, జనవరి 3 : కోర్టు చౌరస్తా నుంచి ఆర్‌అండ్‌బీ అతిథి గృహం మార్గంలో లక్ష్మణ్ అర్థోపెడిక్ ఆసుపత్రి వద్ద కొత్తగా కల్వర్టు నిర్మిస్తున్నందున ఈ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టామని రహదారులు, భవనాలశాఖ, పోలీసుశాఖ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి. రోడ్ విస్తరణలో భాగంగా కోర్టు చౌరస్తా నుంచి సెవెన్‌హిల్స్ వరకు ట్రాఫిక్‌ను మళ్లింపు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ట్రాఫిక్ మళ్లింపు 25 రోజులు కొనసాగుతుందని, సహకరించాలని కోరారు.

మహిళల భద్రతకు 'హాక్‌ఐ' యాప్

» అదనపు డీసీపీ శ్రీనివాస్

కరీంనగర్ క్రైం, జనవరి 3 : మహిళ భద్రత కోసమే హాక్‌ఐ యాప్ తీసుకువచ్చామని, తమఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలోవినియోగించుకోవాలని కరీంనగర్ అదనపు డీసీపీ ఎస్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని 42వ డివిజన్ మార్క్‌ఫెడ్ ప్రాంతంలో శ్రీరామాంజనేయ స్లమ్ సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం హాక్‌ఐ, షీటీంలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అదనపు డీసీపీ హాజరై మాట్లాడారు. ప్రయాణ సమయంలో ఒంటరిగా వెళుతున్న మహిళలు ఆపదలో ఈ ఆప్ ద్వారా ఒక బటన్ నొక్కితే పోలీసు కంట్రోల్ రూంకు సమాచారం అందుతుందన్నారు. మరో ఐదుగురు సమీప బంధువులకు కూడా సమాచారం వెళ్లేవిధంగా సౌకర్యం ఉందన్నారు. ఎలాంటి వ్యక్తిగత, ఇతర సమస్యల కోసమైనా పోలీసు ఠాణాకు వెళ్లిఫిర్యాదు చేయాల్సిన అవసరం లే కుండానే హాక్‌ఐ ద్వారా ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళ వేధింపులు భరించాల్సిన అవసరం లేదన్నారు. మహిళలు, యువతులకు అండగా షీటీంలు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఈవ్‌టీజర్ల సమాచారం ఫోన్, వాట్సప్, హాక్‌ఐ, ఇ-మెయిల్ ద్వారా చేసినా షీటం వెంటనే స్పందించి రక్షణ కల్పించటమే కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. బాధితులకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో మహిళా ఠాణా, షీటీం ఇంచార్జి సిఐ బి రవి, ఎస్‌ఐ నాగయ్య, ఏఎస్‌ఐ విజయమణి, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.


అవగాహనా సదస్సుకు హాజరైన మహిళలు

'50 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పింఛను ఇవ్వాలి'

కరీంనగర్ టౌన్, జనవరి 3: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 50 ఏళ్లు దాటిన కార్మికులకు నెలకు మూడు వేల పింఛను ఇవ్వాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.రాఘవులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బోయిని చంద్రయ్య అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మికుల ముఖ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వాలని, మండల, గ్రామభవన నిర్మాణాలను చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి బోయిని చంద్రయ్య, నాయకులు కన్నం లక్ష్మణ్, ఎం.ప్రభు, పి.రవి, ఉప్పులేటి మొండయ్య, కొమురయ్య, బాబు, సత్యనారాయణ, శంకర్, పర్శరాములు, లహరి పాల్గొన్నారు.

'రైతు సమస్యలపై మాట్లాడితే విమర్శలా'

గణేశ్‌నగర్, జనవరి 3: రైతుల సమస్యలపై సీనియర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడితే టీఆర్‌ఎస్ నాయకులు విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గందె మాధవి విమర్శించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 24 గంటల విద్యుత్ సరఫరాపై జీవన్‌రెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాలను తప్పుబడుతూ టీఆర్‌ఎస్ నాయకులు స్థాయిని మరిచి విమర్శంచడాన్ని ఆమె ఖండించారు. ఇప్పుడు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం అయిన మొదటి సంతకం ఉచితవిద్యుత్ పైనే పెట్టారనే సంగతి రైతులకు తెలిసిందికానీ టీఆర్‌ఎస్ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. 2004 సంవత్సరంలో 1300 కోట్ల రూపాయల రుణాలు మాఫీ


మాట్లాడుతున్న గందె మాధవి

చేసింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేఅన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉంటుందని, రైతులు కాంగ్రెస్ పార్టీని 2019లో అధికారంలోకి తీసుకువస్తారని అన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ మూడు సంవత్సరాల కాలంలో ఎక్కడా పూర్తిస్థాయిలో రుణాలు మాఫీ చేసినా దాఖలాలు లేవన్నారు. జయశంకర్ భూపాలపల్లి జల్లాలో మహిళా రైతులను నిర్బంధించి దాడులుచేసిన ఘటన టీఆర్‌ఎస్ పార్టీకేదక్కిందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనలో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, నాయకులు బాశెట్టి కిషన్, నిఖిల్ చక్రవర్తి, మునీందర్, పోతారపు సురేందర్ పాల్గొన్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కల్పించాలి

» నగర మేయర్ రవీందర్‌సింగ్

కరీంనగర్ టౌన్, జనవరి 3: త్వరలో కరీంనగర్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటిస్తున్నందున ఈ కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించాలని నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ మెప్మా రీసోర్స్ పర్సన్లకు సూచించారు. బుధవారం నగరంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో మేయర్ రవీందర్ సింగ్ రీసోర్స్ పర్సన్లతోస్వచ్ఛ సర్వేక్షణ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్‌పీల కృషితో చెత్తను తగ్గించి స్క్రాప్ సెంటర్లకు పొడి చెత్తను అమ్మేస్థాయికి నగరపాలక సంస్థ చేరుకుందని చెప్పారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, ఇంటితోపాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, సర్వే బృందం అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానం ఇప్పించడం కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దేశవ్యాప్తంగా జరిగే సర్వేక్షణ్ పోటీలో కరీంనగర్ 50వ స్థానం దక్కేందుకు మీవంతు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ఆర్‌పీలు, మహిళా సంఘాల సమస్యలపై ఆలోచన చేస్తుందని, త్వరలోనే ఈ విషయంలో సీఎం కేసీఆర్ ప్రకటన చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌పీలు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రవీందర్‌సింగ్

● సహకరిస్తే మంచి మార్కులు

మహిళలు స్వచ్ఛసర్వేక్షణ్‌కు సహకరిస్తే కార్పొరేషన్‌కు మంచి మార్కులు వస్తాయని తద్వారా నగరానికి మంచి రోజులు వస్తాయని నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. బుధవారం 42వ డివిజన్‌లో జరిగిన మహిళా సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ, చెత్తతో వచ్చే లాభ నష్టాలు, సర్వేక్షణ్ పరీక్షలో కేటాయించే మార్కులు, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై మేయర్ మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కమిషనర్ కె శశాంక మాట్లాడుతూ డివిజన్‌లో 2600 చెత్త బుట్టలను పంపిణీ చేశామని, వాటిని ఇతర అవసరాలకు వినియోగించకుండా తడి, పొడి చెత్తవేస్తూ సహకరించాలని కోరారు. మహిళా సభ్యులను కలిసి బ్యాగులు, పేపర్ కవర్లు తయారు చేయడంలాంటి కుటీర పరిశ్రమలను నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. 42వ డివిజన్‌లో కూడా డీఆర్‌సీసీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, అడిషనల్ కమిషనర్ గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం


కిర్‌పాల్‌సింగ్

కరీంనగర్ టౌన్, జనవరి3: లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జేపీ) జిల్లా అధ్యక్షుడిగా సర్దార్ కిర్‌పాల్‌సింగ్‌నునియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార ప్రతాప్ పటేల్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన నాయకులకు కిర్‌పాల్‌సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి

కరీంనగర్ టౌన్, జనవరి 3: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కవ్వంపల్లి రవి, జనగాం రాజమల్లు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రాజమల్లు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్‌చేయాలని, ఆలోగా వేతనాలను పెంచాలని, మంత్రి కేటీఆర్ కార్మిక సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీని అమలుచేయాలని కోరారు. ఈనెల 6,7 తేదీల్లో మున్సిపల్ సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి శేఖర్, యూనియన్ నాయకులు మురళి, స్వామి, కె.పోచయ్య, బుజ్జమ్మ పాల్గొన్నారు.

ఉత్సాహంగా జీకే యూత్ క్రికెట్ పోటీలు

» 6 మ్యాచ్‌ల నిర్వహణ

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3: జీకే యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరీంనగర్ నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 80 జట్లు పాల్గొంటుండగా, బుధవారం 6 మ్యాచ్‌లను నిర్వహించారు. గత నెల 23న ప్రారంభమైన ఈ పోటీలు ఈ నెల 6న ముగియనున్నాయి. ఉదయం మొదటి మ్యాచ్‌ను జీకే యూత్ జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మొగిలోజు వెంకట్, శ్రీకాంత్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. అనంతరం మ్యాచ్‌లో ప్రతిభచాటిన క్రీడాకారునికి హెల్మెట్‌ను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను, విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీకే యూత్ సభ్యులతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.


పోటీల్లో గెలుపొందిన సతీష్ జట్టు

● పోటీల ఫలితాలు...

బిలాద్ వకూద్ జట్టుపై సతీష్ జట్టు విజయం సాధించింది. సుఫా కనెక్ట్ జట్టుపై సురేశ్ జీపీ కింగ్స్ జట్టు, ఏఎంసీ రాజు జట్టుపై ఇస్లాంపుర జట్టు గెలుపొందాయి. అలాగే కేసీసీ ఆసిఫ్ జట్టుపై శాసాహబ్ జట్టు, గోపాల్‌పూర్ జట్టుపై ఇమాద్ ఎలెవన్ జట్టు, కిషన్‌పుర జట్టుపై నవాజ్ ఎలెవన్ జట్టు గెలుపొందాయి.

సీఐ కోటేశ్వర్‌కు ఘన సన్మానం

మానకొండూర్, జనవరి 3: మానకొండూర్‌లోని స్థానిక విరలేశ్వరాలయంలో బుధవారం పురోహితులు గర్రెపల్లి రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో సీఐ బిల్లా కోటేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. గర్రెపల్లి వామనకిషన్, గంప రాజేందర్, కర్రాఫ్ రామకృష్ణ, గుర్రం కిరణ్ పాల్గొన్నారు.


సీఐ కోటేశ్వర్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు..

- ప్రారంభానికి నోచుకోని స్త్రీశక్తి భవనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

చిగురుమామిడి, జనవరి 3: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మూడు సంవత్సరాల క్రితం రూ. 32లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన స్త్రీశక్తి ఉపాధి హామీ భవనాన్ని లక్షణంగా వదిలేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ నిధుల ద్వారా భారత నిర్మాణ రాజీవ్ గాంధీ సేవా క్రేందంలో భాగంగా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని ప్రారంభం చేసేందుకు కొంత కాలం పాటు ఎదురు చూశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఈ భవనాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరం క్రితం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం మాత్రం ఆర్భాటంగా చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ భవనాన్ని నాటినుంచి నేటి వరకు పట్టించుకొనే వారెవరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంటుంది. ఈ భవనం చుట్టూ లోపల పూర్తిగా పారిశుధ్యం లోపించి చెత్తాచెదారంతో నిండి పోయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరుకూడా పట్టించుకోకపోవడం విడ్డూరమని మహిళా సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం మహిళలకు ఉపయోగపడకుండా అద్దె భవనాల్లో సంబంధిత కార్యాలయం కొనసాగుతున్న విధానంపై మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావడానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారుల చిత్తశుద్ధితో వ్యవహరించాలని మహిళా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.


ఊడిపోయిన కరెంటు స్విచ్ బోర్డు


నిరుపయోగంగా ఉన్న స్త్రీశక్తి భవనం

అధికారుల నిర్లక్ష్యంతోనే నిరుపయోగం

లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకరావడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనం. భవనం నిరూపయోగంగా ఉండడం వల్ల అందులోనే ఫ్యాన్‌లు, కరెంటుకు సంబంధిచిన పరికరాలు చెడిపోయి పరిస్థితి ఏర్పడింది. వెంటనే ఆభవనాన్ని ఉపయోగంలోకి తీసుకరావడానికి చర్యలు తీసుకోవాలి.

- గూడెం లక్ష్మి, రాష్ట్ర మహిళా సమైక్య నాయకురాలు

అందుబాటులోకి తీసుకురావాలి

ఉపాధిహామీ నిధులతో స్త్రీశక్తి భవన నిర్మాణానికి రూ. 32 లక్షలు వెచ్చించి నిర్మాణం చేపట్టి నిరుపయోగంగా ఉంచడం సరైంది కాదు. వేలాది రూపాయలు అద్దె భవనాలకు చెల్లించడం కన్నా సొంత భవనంలోకి వెళ్లడం, అక్కడి నుంచే సంబంధిత కార్యకలాపాలు నిర్వహిస్తే గర్వంగా ఉంటుంది. స్త్రీశక్తి భవనం నిరూనయోగంగా ఉండడం బాధాకరం వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలి.

- బందెల మల్లవ్వ, మహిళా సంఘం అధ్యక్షురాలు

'చెరువుల పూడికతీత రైతులకు వరం'

గన్నేరువరం, జనవరి 3: మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పూడికతీత రైతులకు వరమని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో బుధవారం మూడో విడత మిషన్ కాకతీయ పథకంకింద మూడు చెరువుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హన్మాజిపల్లి, పారువెల్ల, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శరత్ రవు, తహసీల్దార్ జయంత్ , ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ కార్యాలయం ఇన్‌చార్జి భాస్కర్‌రెడ్డ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, సర్పంచులు నవీనా, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

'మహిళా విద్య కోసం సావిత్రీబాయిపూలే కృషి'

గన్నేరువరం, జనవరి 3: బాలికల, మహిళల విద్య కోసం చదువుల తల్లి సావిత్రీబాయిపూలే విశేష కృషి చేసిందని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు నిషాని రాంచంద్రం తెలిపారు. మండలంలోని గుండ్లపల్లి సద్గురు జూనియర్ కళాశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే 187వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సద్గురు కరస్పాండెంట్ కాంపెల్లి రవీందర్, అధ్యాపకులు బుర్ర రమేశ్ , బుర్ర భూమేశ్ , పాల్గొన్నారు.

భూముల పరిశీలన

గన్నేరువరం, జనవరి 3: మండలంలోని పారువెల్ల గ్రామంలో దళితులకు భూమి కొనుగోలు పథకం కింద భూ పంపిణీ చేయడానికి తహసీల్దాదర్ జినుక జయంత్ బుధవారం భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలాభిద్దే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, జనవరి 3: గ్రామాలాభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని సదాశివపల్లి గ్రామంలో బుధవారం యాదవ సంఘ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. మానేరు వాగుపై సదాశివపల్లి నుంచి కరీంనగర్ వరకు దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి తీగల వంతెనను రూ. 149 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాచర్ల లక్ష్మి సభాధ్యక్షత వహించగా జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఎంపీటీసీ కూన శంకర్, ఏఎంసీ నగేష్, మండల ఆరెస్సెస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకట్రాంరెడ్డి, ఏఈ జనార్దన్, నామాల శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, గోపు ఈశ్వర్‌రెడ్డి, యాదవసంఘం అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.


భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

'మార్చిలోగా ఇంటింటికీ నల్లా నీరు'

తిమ్మాపూర్, జనవరి 3: మిషన్ భగీరథ పథకం కింద మార్చిలోగా ఇంటింటికీ నల్లా నీరు ఏడాదిలోగా కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. బుధవారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని అనంతరం మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు వ్యవసాయానికి సాగునీరు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి ప్రాజెక్టులపై దృష్టి సారించారన్నారు. గతంలో మల్లాపూర్ గ్రామంలో తాగునీటికి అనేక ఇబ్బందులు ఉండేవని, నీటి కష్టాలు గట్టెంకేందుకు 31 లక్షల నిధులు ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీపీ బూడిద ప్రేమలత, గ్రామ సర్పంచ్ కనకయ్య, నాయకులు జోగిరెడ్డి, మాతంగి లక్ష్మన్, ఏకానందం, ఎఈ తిరుపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఎస్ఐని కలిసిన నాయకులు

గన్నేరువరం, జనవరి 3: గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా ఎస్ఐ వంశీకృష్ణను వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, సంఘాల సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చంద్రారెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సోల్లు అజయ్‌వర్మ, వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ బూట్ల శ్రీనివాస్, మార్కండేయ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు తెల్ల సంతోష్, సభ్యులు కలసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానం చేశారు. బీజేపీ నాయకులు మునిగంటి లింగయ్య, బద్దం సంపత్ రెడ్డి, బద్దం కరుణాకర్‌రెడ్డి, బూర వెంకటేశ్వర్లు, తెల్ల మహేందర్, వైఎస్ఆర్‌సిపి జిల్లా యూత్ వింగ్ ప్రధానకార్యదర్శి అనిల్, మాలమహానాడు మండల అధ్యక్షుడు ప్రభాకర్ ఉన్నారు.



సంక్షిప్తం...

'ఇసుక అక్రమ రవాణాపై చర్చించండి'

- నేడు మండల సర్వసభ్యసమావేశం

చిగురుమామిడి, జనవరి 3: మండలంలోని ఇందుర్తి గ్రామ శివారులోగల ఎల్లమ్మవాగు నుంచి హైదరాబాద్‌కు అక్రమ ఇసుక రవాణాపై గురువారం జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశంలో చర్చించాలని ఇందుర్తి, ఓగులాపూర్ గ్రామాలతో పాటు మిగితా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో ట్రాక్టర్లతో డంప్ చేసి రాత్రి సమయాల్లో ఎక్స్‌కవేటర్లతో లారీలు నింపి కోహెడ మండలం మీదుగా జోరుగా లారీలు తరలిస్తున్నారని కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల మండల అధ్యక్షులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

ఒకరికి రిమాండ్

శంకరపట్నం, జనవరి 3: మండలంలోని కొత్తగట్టుకు చెందిన పర్శరాములును బుధవారం రిమాండ్ చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన వివాహితపై బుధవారం అత్యాచారయత్నంలో నిందితుడైన పర్శరాములును రిమాండ్‌కు తరలించడం జరిగిందని వారు తెలిపారు.

గుట్కా పట్టివేత

మానకొండూర్, జనవరి 3: మానకొండూర్‌లో బుధవారం అక్రమంగా తరలిస్తున్న గుట్కాను పట్టుకున్నట్లు సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన బండసంతోష్ అనే వ్యక్తి కరీంనగర్ నుంచి శ్రీనివాస్‌నగర్ గ్రామానికి మోటారు సైకిల్‌పై తరలిస్తుండగా మానకొండూర్‌లోని గడిమహెల్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రూ. 5,600 ల విలువ గల గుట్కాను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

'సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ'

గన్నేరువరం, జనవరి 3: సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రించవచ్చని గన్నేరువరం ఎస్ఐ వంశీకృష్ణ అన్నారు. బుధవారం పారువెల్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ముఖ్య కూడలిలో, రహదారుల వెంబడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ, భద్రత పెరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, దాతలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జినుక జయంత్ , సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు అలువాల కోటి, తీగల మోహన్ రెడ్డి, సంగు దేవయ్య, లింగంపెల్లి శ్రీనివాస్, బలరాంరెడ్డి, భూమయ్య, ఎల్లయ్యలున్నారు.

జగిత్యాలలో చోరీ

జగిత్యాల టౌన్, జనవరి 3: జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్‌లో బుధవారం చోరీ జరిగింది. గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి రెండు తులాల విలువ గల బంగారంతో పాటు రూ.13,500 నగదును అపహరించుకుపోయారు. కృష్ణానగర్‌లో నివాసముంటున్న అల్లె రమేష్ తన స్వగ్రామమైన జాబితాపూర్ గ్రామానికి మంగళవారం వెళ్లారు. బుధవారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చేసరికి చోరీ జరిగినట్లు పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీం ఎస్సై రాజు, వేలి ముద్రలు సేకరించారు.

ఎడారి దేశంలో ఏజెంట్ మోసం

- జగిత్యాలకు తరలివచ్చిన ఆరు జిల్లాల గల్ఫ్ బాధితులు
- మోసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన
- ఆదుకోవాలని ఎస్పీ, ఎమ్మెల్యేలకు వినతి


ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసానికి తరలివచ్చిన గల్ఫ్ బాధితులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ఎడారి దేశంలో ఏజెంట్ మోసానికి మళ్లీ తెలుగువారు మోసపోయారు. మంచి జీతం ఉంటుందని నమ్మించి ఏజెంట్ నట్టేట ముంచాడు. దేశం కాని దేశంలో కంపెనీ యాజమాని డబ్బులు చెల్లించకపోవడంతో చేతిలో డబ్బులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత్యంతరం లేక దాదాపు 200 మంది మోసపోయిన బాధితులు జగిత్యాలకు తరలివచ్చారు. జిల్లా ఎస్పీ అనంత శర్మ, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలను కలిసి తమను ఆదుకోవాలంటూ గోడు వెళ్లబోసుకున్నారు. గల్ఫ్‌లో కంపెనీ యాజమానితో కుమ్మక్కై మోసం చేశాడంటూ విన్నవించుకున్నారు.

మోసపోయిన 200 మంది బాధితులు

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సర్ఫరాజ్ పూర్ గ్రామానికి చెందిన సిమ్మల్ల మధు, రమేష్


జగిత్యాల ఎస్పీ అనంత శర్మతో గోడు వెల్లబోసుకుంటున్న బాధితులు

అనే ఇద్దరు కొన్నాళ్లుగా గల్ఫ్ ఏజెంట్లుగా పని చేస్తున్నారు. సౌదీ అరేబియాలో పని ఇప్పిస్తామని, మంచి జీతం ఉంటుందంటూ అమాయకులకు ఎర వేశారు. దీంతో ఉన్న ఊరిలో ఉపాధి లేక చాలా మంది అప్పులు చేసి గల్ఫ్‌కు వెళ్లాలనుకున్నారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, మంచిర్యాల జిల్లాల నుంచి 200 మంది సౌదీ అరేబియా వెళ్లేందుకు ఏజెంట్లకు పాస్‌పోర్టులతో పాటు ఒక్కొక్కరు రూ.3 లక్షలు చెల్లించారు. సౌదీ అరేబియాలోని రియాద్, బత్తా ప్రాంతాల్లోని ఎస్ఎస్‌సీఎల్, జేఎంపీ కంపెనీలలో ప్లంబర్, డక్ ఫిట్టర్, ఎలక్ట్రికల్, మేషన్, కార్పెంటర్, లేబర్ ఉద్యోగాల పేరిట వీసాలు ఇవ్వడంతో 2015 సంవత్సరంలో వీరంతా సౌదీ అరేబియా వెళ్లారు. కొన్నాళ్ల పాటు బాగానే ఉన్నా ఆ తర్వాత కంపెనీ యాజమాని పని లేదంటూ వేధించడం మొదలుపెట్టాడు. ఏడాది కాలంగా బాగానే ఉన్నా, ఆరేడు మాసాలుగా వేతనాలు ఇవ్వడం మానేశారు. దీంతో ఒక్కో వ్యక్తికి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల బకాయిలు రావాల్సి ఉంది. కంపెనీ యాజమానిని అడిగితే పని లేదు.. వెళ్లిపోవాలంటూ పేర్కొనడంతో గత్యంతరం లేక ఇంటిదారి పట్టారు. ఇందులో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు చెందిన దాదాపు 200 మంది ఉన్నారు. పలుమార్లు ఏజెంట్‌కు ఫోన్ చేస్తే పట్టించుకోలేదు. దీంతో బాధితులంతా ఏజెంట్ జగిత్యాల జిల్లాకు చెందినవారు కావడంతో నేరుగా జగిత్యాలకు వచ్చారు. జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేశారు. ఎస్పీ అనంత శర్మను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఏజెంట్ లక్షలాది రూపాయలు తీసుకుని మంచి కంపెనీ, జీతం బాగుంటుందని నమ్మించాడని వివరించారు. అక్కడ పని లేకపోగా, జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడ్డామంటూ గోడు వెల్లబోసుకున్నారు. ఎలాగైనా ఏజెంట్‌పై చర్యలు



జగిత్యాల డీపీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గల్ఫ్ బాధితులు

తీసుకుని తమను ఆదుకోవాలని, లేదంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఎస్పీ అనంత శర్మ ఏజెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వేర్వేరు జిల్లాకు చెందినవారంతా తమ తమ జిల్లాల్లోనే ఫిర్యాదులు చేయాలని, అవసరమైతే ఆయా జిల్లాల ఎస్పీలతో తాను మాట్లాడుతానన్నారు. బాధితులకు న్యాయం చేస్తానని అన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. తమకు న్యాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ విన్నవించారు. అయితే నష్టపోయిన బాధితులంతా మంత్రి కేటీఆర్‌ను కలువాలని నిర్ణయించుకున్నారు. ఒకటి, రెండు రోజుల్లో హైదరాబాద్‌కు వెళ్లి తమ గోడును వెల్లబోసుకోనున్నారు.

ఏజెంట్ మోసంతో వీధిన పడ్డాం..



ఏజెంట్ మోసంతో వీధిన పడ్డాం. మంచి జీతం ఉంటుందని చెప్పడంతో రూ.3 లక్షలు చెల్లించాం. ఏడు నెలల జీతం కూడా రాకపోగా, కంపెనీలో పని లేదంటూ వెళ్లగొట్టారు. చేసిన పనికే రూ.3.50 లక్షలు రావాల్సి ఉంది. నాలాంటోళ్లు చాలా మంది మోసపోయిండ్రు.

- బానోతు రవి, సోమరిపేట, కామారెడ్డి జిల్లా

నమ్మించి మోసం చేసిండు..



జగిత్యాలకు చెందిన ఏజెంట్లు మధు, రమేష్‌లు మమ్ములను నమ్మించి మోసం చేసిండు. నెలకు రూ.50 వేల నుంచి రూ.60 వేల జీతం ఉందంటూ అప్పు చేసి రూ.3 లక్షలు ఇచ్చినాం. మాడబ్బులతోనే ఇక్కడ ఆస్తులు కొనుక్కున్నాడు. కంపెనీ మోసం చేసిందని అడిగితే పట్టించుకోవడం లేదు.

- మహ్మద్ ఖదీర్, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా

అప్పులబాధతో యువ రైతు ఆత్మహత్య


మహిపాల్ (ఫైల్)

సారంగాపూర్, జనవరి 3: అప్పుల బాధతో యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బంధువులు, ఏఎస్సై బేగ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అత్తిని మహిపాల్ అనే యువ రైతు(30) ఉపాధి నిమిత్తం రెండుసార్లు గల్ఫ్‌కు వెళ్లి అప్పుల పాలయ్యాడు. ఇంటి వద్దనే ఉంటూ తనకున్న నాలుగు ఎకరాల పొలంతో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని వరి, పత్తి సాగు చేశాడు. దీంతో పెట్టిన పెట్టుబడితో కొంత మేరకు అయినా అప్పులు తీరుతాయని ఆశించాడు. కానీ పెట్టుబడి సైతం రాకపోవడంతో గల్ఫ్‌కు వెళ్లిన అప్పులు, వ్యవసాయానికి పెట్టిన అప్పులు మొత్తం రూ.5 లక్షల వరకు కాగా, దీంతో మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి వేళల్లో పురుగుల మందు తాగి ఇంట్లోనే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఇతనికి భార్య రజిత, కుమారుడు రాజు ఉన్నారు. తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై బేగ్ పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

హుజూరాబాద్ రూరల్, జనవరి 3: మండలంలోని చెల్పూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ లింగారెడ్డి బుధవారం తెలిపారు. ట్రాక్టర్లను హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- గమనించిన తోటి విద్యార్థులు

ముస్తాబాద్, జనవరి 3: ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఓ విద్యార్థిని బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముస్తాబాద్‌కు చెందిన ఓ బాలిక పదోతరగతి చదువుతోంది. ఎప్పటిలాగే పాఠశాలకు వచ్చిన విద్యార్థిని నోట్‌బుక్‌లో మందు తాగినట్లు రాసుకోవడంతో గమనించిన తోటి విద్యార్థులు హెచ్ఎం విఠల్‌నాయక్‌కు తెలపడంతో చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

వాస్‌లెన్, నూనెను బాటిల్‌లో కలుపుకొని తాగినట్లుగా విద్యార్థిని పేర్కొనట్లు తెలిపారు. ఇటీవలే బాలిక అక్క కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించగా తాను కూడా అనారోగ్యానికి గురవుతాననే భయంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొంటున్నారు.

ఆటో ఢీకొని బాలుడి మృతి

వెల్గటూర్, జనవరి 3: మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం ఆటో ఢీకొని కొత్తపెల్లి నితిక్ (2) అనే బాలుడు మృతి చెందాడు. ఎస్సై మహేంధర్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలకు చెందిన సిగిరి రాజు అనే వ్యక్తి ఏపీ 15 టీసీ 5369 ఆటో ట్రాలీ వాహనంలో కుర్చీలు అమ్మడానికి కొత్తపేటకు వచ్చాడు. కుర్చీలు కొనుగోలు చేయడానికి కొత్తపెల్లి మల్లమ్మ తన మనుమడు కొత్తపెల్లి నితిక్ ఎత్తుకొని మరి కొందరు మహిళలు కలిసి ట్రాలీ వద్దకు వచ్చారు. రాజు అజాగ్రత్తగా ట్రాలీని వెనుకకు తిప్పే క్రమంలో నితిక్‌ను ఢీకొట్టాడు. ఈ క్రమంలో నితిక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన సానికులు నితిక్‌ను కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. బాలుడి తండ్రి విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిగిరి రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


నితిక్ మృతదేహం

సంక్షిప్తం

బాలికపై ఇద్దరు యువకుల అత్యాచారం

సుల్తానాబాద్, జనవరి 3: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మార్కండేయ కాలనీకి చెందిన బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నెల రోజుల క్రితం బాలికను మాయమాటలతో కదంబాపూర్‌కు చెందిన బండి శ్రీనివాస్ (26), పెద్ది నగేశ్ (24) సమీప ప్రాంతానికి తీసుకెళ్లి అత్యా చారానికి పాల్పడ్డారు. ఈ సంఘటనను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి నెట్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ ఘటన వెలుగు చూసిన అనంతరం బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బుధవారం పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్ నేతృత్వంలో విచారణ జరిపారు. వివిధ సెక్షన్‌ల క్రింద ఇద్దరు యువకులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ హబీబ్‌ఖాన్ విలేకరులతో మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి తాము పూర్తిస్థాయిలో విచారణ చేపట్టామని నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించేలా కేసులు నమోదు చేస్తామన్నారు.

ప్రమాదవశాత్తు గొడ కిందపడి కూలీ మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 3: భవన నిర్మాణ పనులలో పాల్గొన్న సైదాపూర్ మండలం లింగాల దుద్దెనపల్లికి చెందిన దూల శంకర్(49) ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడడంతో మృతి చెందాడని కరీంనగర్ మూడవ ఠాణా పోలీసులు తెలిపారు. హుస్సేనిపురలో ఒక ఇంటి నిర్మాణం పనులలో భాగంగా గోడ నుంచి కాలుజారి కిందపడగా తలకు తీవ్రగాయాలతో మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రిమాండ్ ఖైదీ మృతిపై 19న మెజిస్టీరియల్ విచారణ

కరీంనగర్ క్రైం, జనవరి 3: కరీంనగర్ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ కడమంచి వెంకటేశ్ మృతిపై కరీంనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఈ నెల 19న మెజిస్టీరియల్ విచారణ నిర్వహించనున్నట్లు కరీంనగర్ జాయింట్ కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అత్యాచారయత్నానికి పాల్పడిన ఇద్దరి అరెస్టు

చొప్పదండి, జనవరి 3: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఓ వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించినట్లు సీఐ రమేశ్ తెలిపారు. గుమ్లాపూర్‌లో ఓ వివాహితపై కొలపురి అజయ్, కొలపురి సాగర్ అనే యువకులు అత్యాచారయత్నానికి పాల్పడగా అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఇద్దరి అరెస్టును సీఐ రమేశ్ చూపించారు.

దివ్యాంగులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

కరీంనగర్ టౌన్, జనవరి 3: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షల్లో పాల్గొనే అర్హతగల నిరుద్యోగ విద్యాంగులకు ప్రభుత్వం ద్వారా కోచింగ్ ఇప్పించనున్నట్లు జిల్లా మహిళ, పిల్లల, వికలాంగుల, వయోవృద్ధులశాఖ సంక్షేమాధికారి ఎం శారద ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదని పేర్కొన్నారు. పోటీ పరీక్షకు కావాల్సిన అర్హత పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారని తెలిపారు. మూడు నెలల కాలవ్యవధికిగాను రూ.15 వేలకు మించకుండా కోచింగ్ ఫీజు, రూ.5 వేల మించకుండా రీడింగ్ మెటీరియల్, ఇతర ఖర్చుల కోసం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకున్నవారు అనర్హులని తెలిపారు. దరఖాస్తులు 20వ తేదీలోపు సమర్పించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ దివ్యాంగ అభ్యర్థులు దరఖాస్తు నమూనా, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో, www.tvcc.telangana.gov.in, www.wdsc.telangana.gov.in లో సంప్రదించాలని కోరారు.

ఉద్యమ నేతలకు అండగా..

• త్వరలో నామినేటెడ్ పదవుల్లో నియామకం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఎన్నికలకు ఏడాదిన్నర సమయం ఉండగా అధికార టీఆర్ఎస్ పార్టీ ఉద్య మకాలం నుంచి పార్టీతో అనుబంధం పెంచుకున్నవారిపై దృష్టిసారించింది. ఉ ద్యమకాలంలో, ఆ తర్వాత ఎన్నికల్లో, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకవెళ్లడంలో క్రియాశీల పాత్రను నిర్వ హిస్తూ వస్తున్నవారి వివరాలను సేకరిస్తూ వారికి సముచిత స్థానం కల్పించాలని నిర్ణయించిందని సమాచారం. 2002 తెలంగాణ ఉద్య మం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు పార్టీలో ఉంటున్నవారు ఎవరెవరు, ప్రస్తుతం వారు ఏంచేస్తున్నారు అన్న సమాచారాన్ని కూడా ఇంటలిజెన్స్‌వర్గాల ద్వారా తెప్పించుకొని జాబితాలు సిద్ధం చేస్తున్నా రని తెలిసింది. నామినేటెడ్ పదవుల భర్తీ సమయంలో నేరుగా సీఎంవో కార్యాలయం నుంచి జిల్లాల నేతలకు ఫోన్లుచేస్తూ ఫలానా వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు, పార్టీతో అనుబంధం కొనసాగిస్తున్నారా అన్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

● ఇప్పటికే పలువురికి పదవులు

ముఖ్యమంత్రి కేసీఆర్ సీనియర్ కార్యకర్తలు, నేతలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని భావించడంతోనే ఇటీవల నియమించిన రాష్ట్ర ఆర్థిక సంఘం, ఎస్సీ, ఎస్టీ కమిషన్లలో తొలినుంచి టీఆర్ఎస్‌లో ఉన్నవారికి అవకాశం కలిగిందని, అందులోభాగంగానే జిల్లాకు చెందిన గొడిశెల రాజేశం గౌడ్ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ పదవిని పొందారని చెబుతున్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవిని పొందిన రవీందర్ రెడ్డి కూడా ఉద్యమంలో భాగంగా పలు కేసుల్లో ఉన్న వ్యక్తే కావడం గమనార్హం. పార్టీ ఆవిర్భావం తర్వాత న్యాయవాదుల విభాగం లో క్రియాశీల పాత్ర వహించిన బల్మూరి మహేందర్‌రావుకు హైకోర్టు అడ్మినిస్ట్రేటర్ జనరల్ అండ్ అఫిషీయల్ ట్రస్టీ పదవి లభించింది. గతంలోనే జిల్లాకు చెందిన ఘం టా చక్రపాణికి అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలంగాణ పబ్లిక్ కమిషన్ చైర్మన్ పదవి, బీఎస్ రాములు బీసీ కమిషన్ చైర్మన్ పదవి, అల్లం నారాయణకు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి, మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధవనం ప్రాజె క్టు డైరెక్టర్ పదవి, వకుళాభరణం కృష్ణమోహన్‌కు బీసీ కమిషన్ సభ్యుడిగా పదవి లభించిన విషయం తెలిసిందే. వీరందరికి మేధావి వర్గం నుంచి ప్రాతినిధ్యం కల్పించా రు. పార్టీ ప్రజాప్రతినిధులు, నేతల్లో ప్రభు త్వ చీఫ్ విప్‌గా కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్‌గా సోమారపు సత్యనారాయణ, సాంస్కృతి క సారధి చైర్మన్‌గా రసమయి బాలకిషన్, ఈద శంకర్ రెడ్డికి ఐడీసీ చైర్మన్ పదవి, అక్బర్ హుస్సేన్‌కు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి, కోలేటి దామోదర్‌కు పో లీస్ హౌసింగ్‌బోర్డు చైర్మన్, లోక బాపురెడ్డికి మార్క్‌ఫెడ్ చైర్మన్, ప్రభుత్వ సలహాదారుగా జి వివేక్, సుంకె రవిశంకర్‌కు ఎస్సీ సెల్ చైర్మన్, టీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అ. ధ్యక్షుడిగా గెల్లు శ్రీనివాస్ అవకాశం దక్కింది.

● అసంతృప్తులకు తెర వేయాలని..

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలోకి వచ్చినవారికే అటు మంత్రి పదవులు, ఇటు క్రియాశీల పదవులు లభిస్తున్నాయని పార్టీ క్యాడర్‌లో అసంతృప్తి రోజురోజుకు తీవ్రమవుతున్నది. ఈ విషయం గమనించిన పార్టీ అధినాయకత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అసంత్రుప్తులను పెరగనీయరాదని దీనికి శాశ్వతంగా తెరవేయాల్సిందేనని భావించింది. ఇక నుంచి జరిగే పదవుల భర్తీలో తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబోతోం దని తెలిసింది. జిల్లాలో ఉన్నవారికి రాష్ట్రస్థాయిలోని పలు కమిటీల్లో డైరెక్టర్ పదవులు లభించనున్నాయని, జిల్లాస్థాయిలో కూడా పలు పదవులలో వారిని భర్తీ చేసే ఆలోచనలో పార్టీ ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా ప్రస్తుతం జిల్లాలో శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పదవి క్రియాశీలమైందిగా భావిస్తున్నారు. కేంద్రం స్మార్ట్ సిటీగా ఎంపిక చేసిన కరీంనగర్ పట్టణ పరిధిని విస్తరించి ముఖ్యమంత్రి కేసీఆర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేశారు. ఈ అథారిటీ తొలి చైర్మన్ పదవిని పొందాలని పార్టీ నేతల్లో పలువురు పోటీ పడుతున్నారు. పార్టీ సీనియర్ నేత జీవీ రామకృష్ణారావు, మాజీ కార్పొరేటర్ కట్లసతీశ్, కార్పొరేటర్ సునీల్ రావు పోటీ పడుతున్నారు. ప్రముఖ విద్యా సంస్థల అధిపతి, విద్యావేత్త వి నరేందర్ రెడ్డిని ఈ పదవికి ఎంపిక చేస్తే బాగుంటుందనే అభిప్రాయం కూడా పార్టీ నేతల్లో ఉన్నట్లు సమాచారం. పార్టీ అధినేత దృష్టిలో ఎవరున్నారన్నది త్వరలోనే తేలవచ్చని భావిస్తున్నారు.

వేములవాడలో భక్తుల సందడి



భక్తులతో సందడిగా మారిన ఆలయ ప్రాంగణం

వేములవాడ, జనవరి 3: వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం బుధవారం భక్తులతో సందడిగా మారింది. భక్తులు ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి శ్రీస్వామివారిని దర్శించుకుని అభిషేక పూజ, ఇతర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. కోడెమొక్కు, శ్రీస్వామివారి నిత్యకళ్యాణం తదితర పూజలలో పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో శివదీక్షలు ప్రారంభం



శివదీక్షలు స్వీకరించిన భక్తులు

వేములవాడ, జనవరి 3: శ్రీరాజరాజేశ్వర స్వామివారిని అత్యంత నిష్టతో పూజించే శివదీ క్షలు వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో బుధవారం ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి పర్వదినానికి 41 రోజుల ముందు శివదీక్షలు స్వీకరించడం వేములవాడ ప్రాంతంలో ఆనవాయితీ. ఇందులో భాగంగా బుధవారం ఉదయాత్పూర్వం పెద్ద సంఖ్యలో భక్తులు శివదీక్షలను స్వీకరించారు. ఆలయ కళాభవన్‌లో గురుస్వామి వాసాలమర్రి గోపి, తమ్మల భీమన్న, ఆలయ అర్చకులు నందగిరి భాను, శంకరయ్య శివభక్తులకు మాల ధారణ గావించడంతో మండల దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు శ్రీరాజరాజేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివదీక్షలలో భాగంగా భక్తులు గోధుమ వర్ణం వస్త్రాలు, రుద్రాక్షమాల ధరించారు. ఉదయం, సాయంత్రం అత్యంత భక్తినిష్టలతో శ్రీస్వామి వారికి పూజలు నిర్వహిస్తారు. అర్థమండల శివదీక్షలు జనవరి 22న వసంత పంచమి రోజున ప్రారంభం అవుతాయని గురుస్వామి వాసాలమర్రి గోపి తెలిపారు.

రాష్ట్రంలో ప్రభుత్వ విద్య నిర్వీర్యం..

• 40వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి
• బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, జనవరి 3: రాష్ట్రంలో ప్రభుత్వ విధి విధానాలతో విద్య నిర్వీర్యం అవుతుందని, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి సంఘాలతో సంబంధం లేకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం శివనగర్, శ్రీ రాజరాజేశ్వర దేవాలయం కళ్యాణ మండపంలో బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి భాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సావిత్రి భాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలేను ప్రభుత్వాలు గుర్తించలేక పోవడం విచారకరం అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 40 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో గంట కొట్టె అటెండర్, ఊడ్చె స్వీపర్లు లేరని అన్నారు. విద్యా వ్యవస్థను ప్రభుత్వం పటిష్ఠం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో 2 లక్షల ఉద్యోగాలు ఖళీగా ఉన్నాయని, గ్రూప్స్ పరీక్షల ద్వారా వాటిని భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారని, అన్నారు. బీసీల నాయకత్వం పెరాగాలంటే ప్రతి గ్రామంలో బీసీ సంఘాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆర్ అరుణ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శ్రీధర్‌రాజు, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె కృష్ణుడు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎల్లమ్మల లక్ష్మన్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె నరేందర్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు టీ రాజు కుమార్, విద్యార్థి విభాగం నాయకులు కె సుమన్, నాయకులు వీర వెంకటేష్, ఉమేశ్‌యాదవ్, వేముల రామకృష్ణ పాల్గొన్నారు.

సందర్భం

చీకట్లను చీల్చుకుంటూ అక్షర దారి

• నేడు లూయి బ్రెయిలీజయంతి
• ఉమ్మడి జిల్లాలో ఏకైక అంధుల ఆశ్రమ పాఠశాల



బ్రెయిలీ చిత్రంతో తపాలా బిళ్లలు

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల / కొత్తపల్లి) : ఈ లోకంలో ఎన్నో అద్భుతమైన అందాలు ఉంటాయి. రంగుల ప్రపంచంలో ఎన్నో అనంద వీక్షణాలు ఉంటాయి. కానీ అలాంటి అందాలను చూడలేని ఎందరికో అక్షర వెలుగులే దారి చూపుతున్నాయి. ఎప్పుడు వెలుగులు చూడలేమని తెలిసినా కుంగి పోకుండా ఎంతో మంది అంధులు ఎన్నో అద్భుతాలు సాధిస్తున్నారు. అలాంటి వారిలో మరింత ఆత్మ విశ్వాసం కలింగించే విధంగా బ్రెయిలీ లిపి వచ్చింది. బ్రెయిలీ లిపి రావడంతో వారి కోసం ప్రత్యేక వార్తా పత్రికలు మ్యాగజైన్లు ఇలా అనేకం వారి ముందుకు వచ్చాయి. ఫ్రాన్స్‌లో జనవరి 4, 1809లో లూయి బ్రెయిలీ జన్మించారు. ఆయన ప్రమాదవశాత్తు మూడేళ్లలోనే కంటిచూపు కోల్పోయారు. అతన్ని చూసిన చార్లెస్ బార్బియర్ అనే సైనికుడు సైనికుల కోసం రాత్రివేళల్లో సమాచారాన్ని గ్రహించడం కోసం 12ఉబ్బెత్తు చుక్కలతో కూడిన ప్రత్యేక లిపి తయారు చేశారు. 1832లో బ్రెయిల్ ఆ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి కొత్త లిపి తయారు చేసి అంధులకు ఉపయోపడే విధంగా రూపొందించారు. 1852లో బ్రెయిల్ క్షయవ్యాధితో మృతి చెందారు. ఆయన అందించిన లిపి 20వ శతాబ్ధంలో బ్రెయిలీ లిపిగా బాగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచంలోని అనేక భాషల్లో అందులకు బ్రెయిలీ లిపి ద్వారానే విద్యా బోధన జరుగుతోంది. బ్రెయిలీ జన్మదినమైన జనవరి 4న బ్రెయిలీ లిపి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

● కరీంనగర్‌లో అంధుల ఆశ్రమ పాఠశాల

కరీంనగర్ జిల్లా కేంద్రం సమీపంలోని రేకుర్తిలో ఉన్న ఆంధుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బ్రెయిలీ లిపిలో బోధిస్తున్నారు. ఈ పాఠశాలలో 66మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలను 1983లో పాఠశాలను ప్రారంభించారు. దీనిని లయన్స్ క్లబ్ వారు నిర్వహించారు. 1989లో ఎన్జీవోస్ తరుపున నడిపారు. హస్టల్‌ను మాత్రం సంఘిక సంక్షేమ శాఖ వారు నడిపించారు. 2010లో సొంత భవనంలోకి పాఠశాల మారింది. ఇక్కడ విద్యార్థులను ఉపాధ్యాయులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు. చదువుతో పాటు విభిన్న రంగాల్లో శిక్షణనిస్తున్నారు. కంప్యూటర్ కోర్సునూ అందిస్తున్నారు.. సాధరణ సిలబస్‌ను బ్రెయిలీ లిపిలో బోధిస్తున్నారు. వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

సాగునీటిని వృథా చేయొద్దు

» మంత్రి ఈటల రాజేందర్


నీటి విడుదలకు ముందు పూజ చేస్తున్న మంత్రి

తిమ్మాపూర్, జనవరి 3: సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు రైతులు సహకరించాలని మంత్రి ఈటల రాజేందర్ కోరారు. బుధవారం ఎల్ఎండీనుంచి ప్రధాన కాకతీయ కాలువ ద్వారా దిగువకు నీటిని మంత్రి విడుదల చేశారు. అనంతరం మంత్రి ఈటల మాట్లాడుతూ జిల్లాలోవర్షాలు కావల్సినంత కురవక పోవడంతో ఎల్ఎండీ, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో కూడా సరిపడా నీరు లేకపోయినప్పటికీ సింగూరు, మంజీర ప్రాజెక్టులో ఉన్న నీటిని కరీంనగర్‌కు వదలాలని ముఖ్యనాయకులతో కలిసి సీఎం సమీక్షించారు. రెండవ పంటకు నీళ్ళు రాకపోతే కరీంనగర్ రైతాంగానికి ఇబ్బందిపడే అస్కారముందని నేతలు ముఖ్యమంత్రిని వేడుకోగామంజీర, సింగూర్, నిజాం సాగర్‌లో ఉన్న కొంత నీటిని ఎస్సారెస్పీకి కేటాయించారు. ఎస్సారెస్పీ నుంచి వచ్చిన 14 టీఎంసీల నీటి ఎల్ఎండీలో నిల్వ చేశామన్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఎస్సారెస్పీ కెనాల్ రైతులు మోటార్లు పెట్టి నీటిని తీసుకోవడంతో ఒక్క ఏకరం వేసే రైతు మూడు, నాలుగు ఎకరాలు సాగుచేస్తున్నారని అన్నారు. దీంతో కెనాల్ కింద హక్కుదారులైన చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్లు వచ్చే అవకాశం లేదన్నారు. ఇందుకోసం కలెక్టర్లతో, ఎస్పీలతో సమా వేశం ఏర్పాటు చేసి కొంత నీటినియంత్రణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఏప్రిల్ మాసం వరకు నీళ్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేశామని, వరంగల్ జిల్లా ప్రజలకు తాగునీటిని, కరీంనగర్ జిల్లా వారికి మాత్రమే సాగుకోసం నీళ్లు ఇవ్వడం జ రుగుతుందన్నారు.

ఈకార్యక్రమంలో ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు చొలేటి కిషన్‌రావు, చీఫ్ ఇంజనీర్ శంకర్, ఎస్సీ శ్రావణ్‌కుమార్, ఈఈ శ్రీనివాస్, డీఈ సత్యనారాయణ, ఏఈలు కాళిదాసు, రాంబాబు, శ్రీవాణి, అల్గునూర్ సర్పంచ్ చిందం కిష్టయ్య, ఎంపీటీసీ స్వామిరెడ్డి, నాయకులు ఉల్లెంగుల ఏకా నందం, మాతంగి లక్ష్మన్, అధికారులు పాల్గొన్నారు.

నీటి పంపకాలపై సీఈతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వాగ్వివాదం


సీఈతో పెద్దపల్లి ఎమ్మెల్యే వాగ్వివాదం

న్యాయంగా, ధర్మంగా తమ నియోజకవర్గానికి రావాల్సిన నీరు ఎందుకు రావడం లేదని నీటిపారుదల శాఖ చీఫ్‌ఇంజనీర్ శంకర్‌తో పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వాగ్వివాదానికి దిగారు. మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని చీఫ్‌ఇంజనీర్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకోని ఇంజనీర్ శంకర్‌తో నీటి పంపకాలపై తమ నియోజకవర్గానికి అన్యాయం చేస్తున్నారని, పూర్తిస్థాయిలో నీరు ఇవ్వాలని లేదంటే పూర్తిగా తమ నియోజకవర్గానికి నీటిని నిలిపివేయాలని కోరారు. నీళ్లు చివరి వరకు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. నీరు సరిపడినంత లేకపోవడంవల్ల కావాల్సినంతర నీరు ఇవ్వలేకపోతున్నామని సీఈ శంకర్ తెలిపారు. పని చేయాలనుకుంటే చేయండి లేదంటే అధికారులైన ఈఈలు, డీఈలను సెలవుపెట్టి వెళ్లండి అని ఎమ్మెల్యే ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సీజన్ లో పూర్తిస్థాయిలో ఇవ్వడానికి ప్రయత్నిస్తామని సీఈ తెలుపగా పుణ్యకాలం కాస్త గడిచిపోతే కష్టమవుతుందని ఎమ్మెల్యే అన్నారు.

రాష్ట్రస్థాయి సాహితీ పురస్కారానికి
ఎంట్రీల ఆహ్వానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: కరీంనగర్ సాహితీ గౌతమిఆధ్వర్యంలో చింతల లక్ష్మారెడ్డి స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం-2017కు గాను మహిళా కథకుల నుంచి కథా సంకలనాలను ఆహ్వానిస్తున్నట్లు పురస్కార కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ వసంత, సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దాస్యం సేనాధిపతి, గాజుల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2015, 2016, 2017 సంవత్సరాలలో వెలువరించి కథా సంకలనాల నాలుగు ప్రతులను జనవరి 25లోగా డాక్టర్ సిహెచ్ వసంత, ఇంటినెంబర్ 18-12-20, బృందావన్‌నగర్, రోడ్ నెంబర్ 8, హబ్సిగూడ, హైదరాబాద్-500007చిరునామాకు పంపాలని కోరారు. పురస్కారం కింద 5 వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం అందజేయబడుతుందని పేర్కొన్నారు.వివరాలకు 9440525544 ఫోన్‌ద్వారా సంప్రదించాలని సూచించారు.

డీబీఎం-24 వరకు నీటి ప్రణాళిక సిద్ధం

» ఎస్సారెస్పీ సీఈ శంకర్


మాట్లాడుతున్న ఎస్సారెస్పీ సీఈ శంకర్

తిమ్మాపూర్, జనవరి 3: ప్రస్తుతం ఎల్ఎండీలో 14.371 టీఎంసీల నీరు మా త్రమే ఉన్నదని, అందులో ఆరు టీఎంసీలు మిషన్ భగీరథకు పోనూ మిగతా 8.371 టీఎంసీల నీటిని డీబీఎం-24 వరకు ఇవ్వాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని ఎస్సారెస్పీ చీఫ్ ఇంజనీర్ శంకర్ అన్నారు. మండలంలోని ఎల్ఎండీ కాలనీలోగల తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చివరి ఆయకట్టు రైతు సోదరులు ఐడీ క్రాఫ్ట్‌వే సుకొని అవసరం మేరకు నీటిని వినియోగించుకొని కింది పంటలకు నీరు అందే విధంగా సహకరించాలని గతంలోనే మంత్రి తెలిపారన్నారు. నీటి విడుదల సందర్భంగా రాత్రి, పగలు అధికారుల పర్యవేక్షణలో ఆయకట్టు చివరి భూములకు నీళ్లు వెళ్లేవిధంగా చూడాలని వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎగువ ఎల్ఎండీలో 116 వరకు దాదాపు 2400 పైచిలుకు 3 నుంచి 10 హెచ్‌పీ వరకు కరెంట్ మోటార్లు, పంపులు పెట్టి రైతులు నీటిని తరలించడం జరుగుతుందన్నారు. డీ-83కి 1800 క్యూసెక్కుల నీరు పోతేనే చివరి ఆయకట్టుకు సరి పోతుందన్నారు. రాబోయే సీజన్‌లో త్వరలో తగు ప్రణాళికను సిద్ధం చేసుకొని డీ-83 మూడు రోజులు, డి-86 నాలుగు రోజులు ఈమేజర్ డిస్ట్రిబ్యూటరీలకు నీటిని ఇవ్వడానికి కృషి చేస్తామని అన్నారు. ప్రస్తుతం కాకతీయ కాలువ ద్వారా దాదాపు 2,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు.

ఆర్థిక సంఘం చైర్మన్‌గా రాజేశం గౌడ్

- **ఆమోదం తెలిపిన గవర్నర్ నరసింహన్**
- **జీవో విడుదల చేసిన ప్రభుత్వం**
- **రెండు సంవత్సరాల పాటు పదవి**


రాజేశం గౌడ్

జగిత్యాల, జనవరి 3 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్‌గా జగిత్యాలకు చెందిన గొడిసెల రాజేశంగౌడ్‌ను ప్రభుత్వం నియమించగా, బుధవారం రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ఆమోదం తెలిపారు. పంచాయతీ రాజ్ యాక్ట్ 1994 (యాక్ట్ 13 ఆఫ్ 1994) ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్‌గా గొడిశెల రాజేశం గౌడ్‌ను నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ డిసెంబర్ 29న ఆమోదం తెలిపారు. రాజ్యాంగపరమైన పదవి కావడంతో గవర్నర్ ఆమోదం కోసం పంపగా, బుధవారం గవర్నర్ నరసింహన్ గొడిశెల రాజేశం గౌడ్‌ను చైర్మన్‌గా, కమిటీ సభ్యునిగా జడ్పీ మాజీ సీఈవో ఎం.చెన్నయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే దీనికి అనుబంధంగా పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో నెం.1 ద్వారా బుధవారం తాజాగా జీవోను విడుదల చేశారు. వీరి నియామకం బుధవారం నుంచి అమలులోకి రానుండగా, కాలపరిమితి రెండు సంవత్సరాల మేరకు ఉంటుంది.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 3 : కరీంనగర్ మండలం జూబ్లీనగర్ శివారులో లారీ అతివేగంగా కారును ఢీకొట్టిన ప్రమాదంలో కారు నడుపుతున్న గిరిమల్ల రాజేంద్రప్రసాద్(34) తీవ్రగాయాలతో అపోలో రీచ్ ఆసుపత్రిలో చిక్సిత పొందుతూ మృతి చెందాడు. అతని సోదరుడు సుధీర్‌కుమార్‌కు గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం...భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్ బయోమెడికల్ ఇంజనీర్‌గా అపోలో రీచ్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తూ తీగలగుట్టపల్లిలో నివాసం ఉంటున్నాడు. రాజేంద్రప్రసాద్ తన సోదరుడు సుధీర్‌కుమార్‌తో కలిసి బుధవారం మధ్యాహ్నం తీగలగుట్టపల్లి నుంచికారులో మంచిర్యాలకు వయా చామనపల్లి ద్వారా వెళుతుండగా ఎదురుగా అతివేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో కారు నడుపుతున్న రాజేంద్రప్రసాద్ తలకు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్యగిరిమల్ల కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావ లోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?

సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!




రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్






ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలు పెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
అరుగు

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి





యూట్యూబ్ క్రేజ్ 'హాఫీజ్'

- 'తెలుగు టెక్ట్యూట్స్ ఛానల్' ద్వారా టెక్నాలజీ పాఠాలు
- ప్రతిష్ఠాత్మక అవార్డులు...
- గుర్తింపు పొందిన కాలనీ యువకుడు

సాధారణ విద్యార్హత, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ యువకుడు ఆధునిక టెక్నాలజీని నమ్ముకున్నాడు. కంప్యూటర్ ద్వారా స్వతహాగా సాంకేతిక అంశాలను ఒంటపట్టించుకుని తనలోని నైపుణ్యాన్ని పెంపొందించుకున్నాడు. అంతటితో ఆగకుండా తాను నేర్చుకున్న విద్యను ఇతరులకు నేర్పాలని, ఆర్థికంగా స్థిరపడాలనే ఆకాంక్షను సోషల్ మీడియా ద్వారానే ఎంచుకున్నాడు. అనతికాలంలోనే సోషల్ మీడియాలో విశేష గుర్తింపు, అవార్డులు సాధించడమేగాక సోషల్ మీడియా ద్వారా ఆర్థికంగా స్థిరపడ్డాడు కాలనీకి చెందిన హాఫీజ్ సయిూద్. **- యైటింక్లయిన్‌కాలనీ**

● నెటిజన్లను ఆకట్టుకునేలా..

2006లో హాఫీజ్ యూట్యూబ్‌లో 'తెలుగుటెక్ట్యూట్స్' ఛానల్ ప్రారంభించాడు. ఈ ఛానల్ ద్వారా కంప్యూటర్‌లో ఎంఎస్ ఆఫీస్, ఫోటోషాప్, టాలీ, కోరల్‌డ్రా, ఆటోక్యాడ్ వంటి సాంకేతిక పాఠాలు, మొబైల్ టెక్నాలజీ, ఫేస్‌బుక్, వాట్సప్, టెలిగ్రామ్, జీ మెయిల్ వాడకంలో ట్రిక్స్, సందేహాలు, అప్‌డేట్ వర్షన్‌లు అప్‌లోడ్ చేయడం ప్రారంభించాడు. నెటిజన్లు ఆకట్టుకునేలా పోస్టులు ఉండడంతో తెలుగుటెక్ట్యూట్స్‌కు అనూహ్యమైన ఆదరణ లభించింది. 2వేలకుపైగా వీడియోలు పోస్టు చేయగా, 5 కోట్ల మంది వీక్షకులు, 5లక్షల 13వేలమంది సబ్‌స్క్రైబర్ల ద్వారా యూట్యూబ్‌లో అనతికాలంలోనే హాఫీజ్ క్రేజ్ సంపాదించుకున్నాడు.



సోషల్‌మీడియా సమ్మిట్‌అవార్డు అందుకుంటున్న హాఫీజ్

● ప్రతిష్ఠాత్మక అవార్డు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్‌లో నిర్వహించిన సోషల్ మీడియా సమ్మిట్ అవార్డు లో యూట్యూబ్‌లో అత్యధిక ఆదరణ పొందినందుకు హాఫీజ్‌ను 'బెస్ట్‌టెక్ యూట్యూబ్' అవార్డుతో సత్కరించింది. హాఫీజ్ ఛానల్‌కు లక్షకుదాటిన సందర్భంలో యూ ట్యూబ్ సంస్థ 'సిల్వర్‌ప్లేబటన్' అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేసింది. అవార్డులే కాకుండా పలు కంపెనీలు, సంస్థలు వెబ్‌సైట్లు హ్యాక్‌కు గురైనపుడు హాఫీజ్‌ను సంప్రది స్తున్నాయి. మొబైల్‌బ్యాంకింగ్, వాట్సప్, జీమెయిల్, ఫేస్‌బుక్ హ్యాకింగ్ బారినపడిన వందలాది మంది హాఫీజ్ సాయం పొందుతున్నారు.

● స్వయంకృషితో ఎదిగిన హాఫీజ్

కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఇంటర్మీడియెట్ వరకే చదువుకున్న హాఫీజ్, స్వయంకృషితో టెక్నాలజీపై పట్టుసాధించాడు. మొదట ఎస్టీడీ బూత్‌లో పనిచేసిన హాఫీజ్, తర్వాత కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో సహాయకుడిగా చేరాడు. సహాయకుడిగా పనిచేస్తూనే కంప్యూటర్ కోర్సులు, సాంకేతిక అంశాలను ఇంటర్నెట్ సాయంతో స్వతహాగా నేర్చుకుని పట్టుసాధించాడు. 'టైమ్‌నెట్‌సొల్యూషన్' కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తూనే యూట్యూబ్‌లో 'తెలుగుటెక్ట్యూట్స్' పేరిట ఛానల్ నిర్వహిస్తూ తాను నేర్చుకున్న విద్యను ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి నేర్పుతున్న హాఫీజ్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు.






చైతన్యపరచడమే లక్ష్యం -హాఫీజ్

ఇంటర్నెట్, మొబైల్ వాడకం పెరిగిన ప్రస్తుత కాలంలో సైబర్‌నేరాలు సైతం అదే స్థాయిలో జరుగుతున్నాయి. అవగాహన లేక చాలామంది మోసపోతున్నారు. అలాంటి మోసాలను అరికట్టడంతో పాటు, ప్రజలను టెక్నాలజీ పరంగా చైతన్యవంతులనే చేయడమే లక్ష్యం. ఇతర భాషల్లో కంప్యూటర్ పాఠాలు విరివిగా నేర్చుకునే అవకాశం ఉన్నా తెలుగులో మాత్రం అటువంటి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. తెలుగు టెక్ట్యూట్స్ ద్వారా అందరికీ అందుబాటులో ఉంచుతున్నాను.

బద్దిపోచమ్మ ఆలయానికి మహర్దశ



బద్దిపోచమ్మ ఆలయం ఉన్న ప్రాంతం(ఊహాచిత్రం)



ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం అనుబంధ శ్రీబద్దిపోచమ్మ ఆలయానికి త్వరలో మహర్దశ పట్టనుంది. నిత్యం వేలాది మంది భక్తులు బోనాల మొక్కు చెల్లించుకునే బద్దిపోచమ్మ ఆలయం అత్యంత ఇరుగ్గా ఉంది. దీంతో భక్తులు బోనాలతో నడిరోడ్డుపైనే ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నిరీక్షించాల్సి వస్తోంది. రాష్ట్రంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానాన్ని రూ.400 కోట్ల అంచనా వ్యయంతో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీడీఏ)ను ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్దసాని పురుషోత్తమరెడ్డిని వైస్‌చైర్మన్‌గా నియమించారు. ఆలయ అభివృద్ధి కోసం వీటీడీఏ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రసిద్ధి చెందిన ఆర్కిటెక్టులు డిజైన్ల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. పలు మార్లు డిజైన్లను సీఎం కేసీఆర్ పరిశీలించగా మరిన్ని డిజైన్లు రూపొందించడంతోపాటు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే విధంగా ఉండాలని, అదే సమయంలో ఆలయ పరిసరాలు ఆహ్లాదభరితంగా ఉండాలని ఆదేశించారు. -వేములవాడ

- ఆలయ విస్తరణకు సన్నాహాలు
- 2034 చదరపు గజాల సేకరణకు ఏర్పాట్లు
- పరిహారం అంచనాలో అధికారులు



బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలతో భక్తులు

● అమ్మవారి భక్తులకు నీడ కరువు.. రోడ్లపైనే నిరీక్షణ..

వేములవాడ శ్రీరాజరాజేశ్వరక్షేత్రంలో ప్రధాన ఆలయం తరువాత భక్తులు ఎక్కువగా సందర్శించేది బద్దిపోచమ్మ ఆలయం. శ్రీస్వామివారిని దర్శించుకున్న భక్తులలో ఎక్కువ శాతం మంది బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని బోనాల మొక్కు సమర్పించుకోవడం ఆనవాయితీ. ఈ లెక్కన రాజన్నను దర్శించుకున్న వారిలో దాదాపు 50 శాతం మంది భక్తులు బద్దిపోచమ్మ ఆలయాన్ని సందర్శిస్తారు. బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకుంటేనే వేములవాడ క్షేత్ర పర్యటన సంపూర్ణంగా జరిగిందని భావిస్తారు. ఫలితంగా ఎప్పటికప్పుడు బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. అయితే ఇందుకు అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడంతో ప్రతి సోమ, మంగళ, శుక్రవారాలలో వేలాది మంది భక్తులు రోడ్లపైనే తలపై బోనం పెట్టుకుని గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది. అమ్మవారికి బోనం సమర్పించడం ఇక్కడి ప్రధాన మొక్కుబడి కాగా, ఆలయంలోపల పట్నాలు వేయడం, కల్లుశాక సమర్పించడం వంటి మొక్కులు ఉన్నాయి. ఆలయం లోపల కూడా ఇరుగ్గా ఉండడంతో భక్తులు లోపలికి వెళ్లడం, బయటికి రావడం ఇబ్బందికరంగా మారింది. కేవలం 212 చదరపు గజాలు మాత్రమే ఉన్న ఆలయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం దుర్లభంగా మారింది. దీంతో ఆలయ విస్తరణ తప్ప మరోమార్గం లేదని అధికారులు నిర్ధారణకు వచ్చారు.

● బద్దిపోచమ్మ ఆలయ విస్తరణకు 2034 చదరపు గజాల స్థలం

ఇరుగ్గా ఉన్న బద్దిపోచమ్మ ఆలయాన్ని దాదాపు పదింతలు విశాలంగా తీర్చిదిద్దాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం ఆలయానికి వెనుకవైపు, ఉత్తరం వైపు ఉన్న ప్రైవేటు ఇళ్లు, ఖాళీ స్థలం సేకరించనున్నారు. రాజన్న ఆలయ డిజైన్లు రూపొందించిన ప్రముఖ ఆర్కిటెక్టు ముక్తీశ్వర్, నాగరాజు ఈ మేరకు బద్దిపోచమ్మ ఆలయ విస్తరణకు సంబంధించిన డిజైన్లను రూపొందించారు. వీటి ప్రకారం ప్రస్తుతం 212 చదరపు గజాలలో ఉన్న బద్దిపోచమ్మ ఆలయాన్ని 2034 చదరపు గజాలలో విస్తరించనున్నారు. ఆలయానికి పడమర వైపు, ఉత్తరం వైపు ఉన్న రోడ్డను 70 అడుగుల వెడల్పుతో విస్తరించాలని, ఇందుకోసం 568 చదరపు గజాల స్థలం అవసరం అవుతుందని అంచనా వేశారు. రోడ్ల విస్తరణకు అవసరమైన స్థలం పోగా, 1466 చ.గజాలలో ఆలయం విస్తరించడంతో పాటు 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో బోనాల మండపం, పట్నాల మండపం నిర్మించనున్నారు. ఇవేకాకుండా నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తులలో (జీ ప్లస్ వన్) క్యూ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఫలితంగా బోనాలతో వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఇందుకు సంబంధించిన డిజైన్లు పూర్తికావడంతో భూ సేకరణపై త్వరలో దృష్టి సారించనున్నారు. ఈ మేరకు ముంపునకు గురికానున్న ఇండ్ల జాబితా రూపొందించగా, నష్టపరిహారం అంచనా కోసం జిల్లా కలెక్టర్ ద్వారా రోడ్లు భవనాల శాఖ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. పరిహారం అంచనాలు పూర్తి కాగానే భూసేకరణ ప్రారంభించే అవకాశం ఉంది.



ఆలయ విస్తరణ ప్రతిపాదనల ఊహాచిత్రం



బద్దిపోచమ్మ భక్తులకు సకల సౌకర్యాలు

-దూస రాజేశ్వర్, కార్యనిర్వహణాధికారి

బద్దిపోచమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు, ఆదేశాల మేరకు ఆలయ విస్తరణపై డిజైన్లు రూపొందిచడంతోపాటు అవసరమైన భూ సేకరణపై అంచనాలు సిద్ధమయ్యాయి. బద్దిపోచమ్మ ఆలయాన్ని విశాలంగా తీర్చిదిద్దడంతో పాటు బోనాల మండపం, పట్నాల మండపం, జీ ప్లస్ టూ క్యూ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతాం.



ఆలయ విస్తరణకు సేకరించనున్న ప్రతిపాదిత స్థలం



ఊరంతా ఒక్కటైంది..

- వ్యవసాయంలో అభివృద్ధి సాధిస్తున్న గ్రామస్థులు
- లక్ష్మీపూర్ రైస్, సీడ్ పేరుతో మార్కెటింగ్
- ఆరు నెలల్లో రూ.60 లక్షల వ్యాపారం

ఆ ఊరి రైతులంతా ఒక్కటయ్యారు. పంటలు పండినా సరైన ధర రాకపోవడంతో ప్రతి ఏటా నిరాశ చెందేవారు. మార్కెట్‌లో ఏ వస్తువుకైనా డిమాండ్ ఉండగా తమ పంటలకు ఎందుకు ఇలా అవుతోందని ఎంతో ఆలోచించారు. మధ్య దళారుల మాయాజాలంతో తీవ్రంగా నష్టపోతున్నామని గ్రహించారు. గ్రామ రైతులంతా ఏకమై సహకార సంఘం ఏర్పాటు చేసుకుని తాము పండించిన ధాన్యం పట్టించి బియ్యం అమ్మడం మొదలు పెట్టారు. క్రమంగా విత్తనాలు కూడా ఉత్పత్తి చేసి చుట్టు పక్కల గ్రామాల రైతులకు అమ్ముతూ ఆర్థికంగా అభివృద్ధి సాధించారు.

జగిత్యాల రూరల్, జనవరి 3 : జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ రైతులు సహకార సంఘం ఏర్పాటు చేసుకుని లక్ష్మీపూర్ బ్రాండ్ పేరుతో బియ్యం, విత్తనాలు మార్కెటింగ్ చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి 5 కి.మీ. దూరంలో ఉన్న జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ జనాభా 3,776. గ్రామంలో 1900 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా 1600 ఎకరాలు సాగవుతుంది.

గ్రామంలో 1200 మంది రైతులు ఉంటారు. ఊరు పక్కనే చెరువు, ఎస్సారెస్పీ కాలువ ఉంటుంది. వీటిపై ఆధారపడి పంటలు సాగు చేస్తుంటారు. మొదట తాము పండించిన వడ్లు పట్టించి బియ్యం విక్రయించడం కోసం సహకార సంఘం ఏర్పాటు చేసుకున్నారు. ఐదుగురు సభ్యులతో మొదలైన సంఘ సంభ్యుల సంఖ్య 222కు చేరుకుంది. సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులే బియ్యం మార్కెటింగ్ చేసి లాభాలు పొందుతున్నారు.


గ్రామంలో 90 శాతం రైతు కుటుంబాలే. అధిక దిగుబడులు సాధిస్తున్నా పంట అమ్మేటపుడు అసంతృప్తి ఉండేది. మారతున్న కాలంతో పాటు వినూత్నంగా ఆలోచించడం మొదలు పెట్టారు. గ్రామస్థులే సంఘంగా ఏర్పడ్డారు. బియ్యం అమ్మడమే కాకుండా విత్తనాలను ప్రాసెసింగ్ చేస్తూ చుట్టు పక్కల గ్రామాలకు విక్రయిస్తున్నారు. లక్ష్మీపూర్ గ్రామ పరస్పర సహకార సంఘంతో ఆర్థికంగా అభివృద్ధి సాధించారు.

● ఐదుగురితో మొదలై..

గ్రామంలో ఏడాది క్రితం ఐదుగురు సభ్యులతో సహకార సంఘానికి బీజం వేశారు. వారి ఆలోచనలు నచ్చిన గ్రామంలోని రైతులు సభ్యులుగా చేరారు. ఆరు నెలల్లోనే సంఖ్య 222కి చేరింది. సభ్యులందరి సహకారంతో సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఆరు నెలలకోసారి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. సంఘ ప్రతినిధులుగా చైర్మన్‌తో పాటు 8 మంది ఉంటారు.

● లక్ష్మీపూర్ రైస్‌తో మార్కెటింగ్

గ్రామంలో ఎక్కువగా బీపీటీ, హెచ్‌ఎంటీ, జైశ్రీరాం, వరి రకాలు సాగు చేస్తుంటారు. ఇక్కడి రైతులు అన్ని రకాల యాజమాన్య పద్ధతులు పాటిస్తుండటంతో ఎకరాకు 25-28 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఎవరికి వారే ధాన్యం ఆరబెట్టి గ్రామంలోని మిల్లులో మరాడిస్తారు. బియ్యం నాణ్యతగా ఉంటే సంఘం తీసుకుని గోదాంలో నిల్వ ఉంచి మార్కెట్ రేటుకు వినియోగదారులకు విక్రయిస్తారు. వచ్చిన సొమ్ములో కొంత సంఘంలో జమ చేస్తారు. మిగతా సొమ్ము రైతులకు చెల్లిస్తారు.



లక్ష్మీపూర్ గ్రామం



వరిలో కేలీలు ఏరుతున్న రైతులు



రైతుల సహకారంతో అభివృద్ధి

-తిరుపతి రెడ్డి, సంఘం చైర్మన్

రైతులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. దీంతో దిన దినాభివృద్ధి సాధిస్తున్నాం. రైతులు తయారు చేసిన పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి సత్ఫలితాలు సాధిస్తున్నాం.



మరిన్ని ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తాం..

-లక్ష్మారెడ్డి, రైతు

ఇదివరకే లక్ష్మీపూర్ బ్రాండ్ పేరుతో రైస్, సీడ్ విక్రయాలు జరుపుతున్నాం. త్వరలో నువ్వులు, కూరగాయలు సాగు చేసి నేరుగా విక్రయించేలా మార్కెటింగ్ సెంటర్‌కు ప్రయత్నిస్తున్నాం.

● రైతే రాజు అన్న నానుడి నిజం చేస్తున్న రైతులు..

రైతు రాజు అన్న నానుడిని లక్ష్మీపూర్ రైతులు నిజం చేస్తున్నారు. తాము ఉత్పత్తి చేసి మార్కెటింగ్ చేస్తున్న రైస్, సీడ్‌ల విక్రయాలు చేపట్టగా ఇప్పటి వరకు రూ.60 లక్షల వ్యాపారం నిర్వహించామని రైతులు పేర్కొంటున్నారు. ఖర్చులు పోను సంఘం ఆదాయం రూ.6 లక్షలకు చేరింది. నువ్వులను మార్కెటింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కూరగాయల సాగు చేయించి నేరుగా విక్రయించేలా లక్ష్మీపూర్ క్రాస్ రోడ్డు వద్ద మార్కెట్ సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. రైతుల పట్టుదలను గుర్తించిన ప్రభుత్వం 'మినీ ప్రాసెసింగ్ యూనిట్' ఏర్పాటుకు నిధులు మంజూరు చేసింది.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS	10.00,3.30,8.40,11.15
PVR INORBIT MALL	10.40,5.25,8.10,10.50
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 1.50,10.50
PVR CENTRAL MALL	పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR FROUM MALL	10.15,1.35,4.25,8.00,10.50
INOX	ఎ/సి - 2.00,5.20,10.30
INOX	కాచిగూడ - 1.15,7.20
Cinemas AMEERPET	11.15,8.00,10.40
Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ATTAPUR	10.30,1.20,3.40,7.15
Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30
MM	ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN	10.45,1.50,4.50,7.40,10.40
CINEPRIDE	11.30,2.45,6.30,9.45
ASIAN MULTIPLEX	- 11.00,1.50,4.50,7.40
ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45
ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
MULTIPLEX RVK	11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHANKWAR	చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN	10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN	10.40,1.45,4.30,7.40,10.30
ASIAN MULTIPLEX	కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN	10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA	కాప్రా - 10.35,4.35,10.30
ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHANKWAR	చింతల్ - 11.30,6.30
PVR INORBIT MALL	11.00,4.30,11.00
PVR RK COMPLEX	బంజారాహిల్స్ 11.00,7.25
PVR CENTRAL MALL	11.30,5.15,11.00
PVR FROUM MALL	1000,1.15,4.30,7.45,11.00
PRASADS	ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX	11.00,2.30,6.00,9.30
INOX	10.00,3.10,10.10,
Cinemas AMEERPET	అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemas SHAMEERPET	శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis	కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis	సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis ATTAPUR	10.30,1.20,7.30,10.45
TIVOLI	- 11.00,4.45,7.40,10.20
Cine Planet	10.35,1.20,7.35,10.20
MM	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
T	11.15,2.15,9.15
Cinetown	మియాపూర్ - 11.15,6.15,9.15
MULTIPLEX RVK	ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN	హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN	నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

రేపటి నుండి
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్సీపురం
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
ప్రతాప్ 70 - లంగర్‌హౌజ్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట
BR హైటెక్ 70 - మాదాపూర్

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES — ASIAN ENTERPRISES RELEASE

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR Inorbit Mall 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK Complex బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR Central Mall 10.05,1.25,4.20,7.55,10.50
PVR Froum Mall 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemax Ameerpet 11.30,1.30,7.45,10.45
Cinemax Shamerpet 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis Kukatpally 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis CCPL Malkajgiri 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis Attapur 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI Secunderabad సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN Multiplex Kukatpally కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

ASIAN Lakshmikala Cinepride మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN Radhika Multiplex 10.45,1.40,7.35,10.15
ASIAN ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown Miyapur సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN Shah Ghouse చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి
సూపర్ - బాలాపూర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి

విమల్ 70 - బాలానగర్
శ్రీదేవి 70 - చిలకలగూడ
అంబ - మెహిదీపట్నం

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం

ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్ పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్ పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్ పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ్

భూ ఆక్రమణదారులపై విచారణ జరుపాలి

» భూసాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో డీఆర్వోకు వినతిపత్రం



డీఆర్వోకు వినతిపత్రం అందించిన భూ సాధన పోరాట కమిటీ సభ్యులు

పెద్దపల్లి టౌన్, జనవరి 3: పెద్దపల్లి జిల్లాలోని కూనారం గ్రామంలో గల సీలింగ్ భూములను కబ్జా చేసిన భూ ఆక్రమణదారులపై విచారణ జరిపి భూమి లేని నిరుపేదలకు భూమిని పంచాలని భూసాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో డీఆర్వో పద్మయ్యకు వినతిపత్రం అందించారు. శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామ శివారలోని వేలాది ఎకరాల నైజాం సర్కార్ ఇనాం భూములను, దేశ్‌పాండే భూములను బినామీ పేర్లతో దొంగపట్టాలు పొంది ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. పలుమార్లు తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఆక్రమణదారులపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కుల నుంచి భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూసాధన పోరాట కమిటీ కన్వీనర్ గూళ్ల రాజు, కోకన్వీనర్ మండి మడుగుల మల్లన్న, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల మల్లేశం, మామిడిపెల్లి బాపయ్య, రెడ్డి రాజుల రాజయ్య, రాజన్న, జునుమాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు హేమ ఎంపిక


హేమను అభినందిస్తున్న ఎంపీ వినోద్ కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3: హర్యానా రాష్ట్రంలోని రోహ్‌తక్‌లో ఈ నెల 6 నుంచి 12వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి మహిళల బాక్సింగ్ పోటీలకు జిల్లాకు చెందిన హేమ ఎంపికయింది. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో విశేష ప్రతిభచాటిన హేమ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం వీరస్వామి తెలిపారు జాతీయ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంకు చెందిన అంబాల హేమను బుధవారం కరీంనగర్ ఎంపీ బి వినోద్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి వీరస్వామి, కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

అనారోగ్యం భరించలేక ఆత్మహత్య

జగిత్యాల రూరల్, జనవరి 3: మండలంలోని తారకరామానగర్ గ్రామానికి చెంది న కోటగిరి జగదీశ్వర్(56) బుధవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం జగదీశ్వర్ కొన్ని రోజుల కింద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆరోగ్య సమస్యలు పెరిగడంతో తీవ్రంగా మనస్థాపం చెందాడు. బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దివ్యాంగులకు దిక్సూచి 'సారథి'

● యాప్ రూపొందించిన కేంద్రం ● అందుబాటులో ప్రభుత్వ పథకాల సమాచారం

మీ కోసం

మెట్‌పల్లి, జనవరి 3: దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సారథి దిక్సూచిల మారింది. దివ్యాంగులకు సమాచారాన్ని అందించడానికి 'దివ్యాంగ్ సారథి' పేరిట కేంద్ర ప్రభుత్వం యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ వల్ల దివ్యాంగులు పలు అంశాల గురించి తెలుసుకోవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి కోసం అమలు చేస్తున్న పథకాల గురించి తెలియకపోవడంతో చాలా మంది అవకాశాలను వినియోగించకో లేకపోతున్నారు. ఇప్పుడిక ఆ ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక యాప్ 'దివ్యాంగ్ సారథి'ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో వారికి సంబంధించిన అన్ని అంశాలను తెలుసుకునే వీలు ను కల్పించారు. దివ్యాంగుల సారథి యాప్ గురించి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనమిది....

● యాప్ వినియోగం ఇలా...

దివ్యాంగ్ సారథి యాప్ స్మార్ట్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ఎప్పటికప్పుడు విలువైన సమాచారాన్ని తెలుసుకొని లబ్ధి పొందవచ్చు. తమ మొబైల్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి దివ్యాంగ్ సారథి అని టైప్ చేస్తే యాప్ కనిపిస్తుంది.



దివ్యాంగ్ సారథి యాప్

దానిని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఈ యాప్‌లో అన్ని రకలా సమాచారం అందుబాటులో ఉంటుంది. ఈ సమాచారం కేవలం ఇంగ్లీస్, హిందీ భాషల్లోనే లభిస్తుంది. ఎవరిని ఎలా సంప్రదించాలో తెలిపే ఫోన్ నంబర్లు కూడా ఇందులో పొందుపరిచారు.

● వీరి కోసమే...

అంధత్వం, వినికిడి, మూగ లక్షణాలు ఉన్నవారు, నడవ లేని వారు, మరుగుజ్జులు, మానసిక వికలాంగులు, మస్తిక్క పక్షవాతం, ఆమ్లదాడి బాధితులు, తీవ్ర నాడీసంబంధ సమస్యలు కలిగినవారికి ఇది ఉపయోగపడుతుంది.

● ఉద్యోగ వివరాల కోసం

దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలను, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

● కృత్రిమ అవయవాలు

భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ వివరాలను తెలుసుకోవచ్చు. ఈ అవయవాలు కావాలంటే ఏంచేయాలి? ఎలా దరఖాస్తు చేసుకోవాలో వివరాలు ఉండడంతో పాటు ఆయా ప్రాంతాల వారీగా సమాచారం ఉంటుంది.

● ప్రత్యేక సంస్థల వివరాలు

- జాతీయ దివ్యాంగ ఆర్థిక అభివృద్ధి సంస్థ
- జుంగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ద హియరింగ్ హేండీక్యాప్‌డ్
- స్వామి వివేకానంద పునరావస శిక్షణ కేంద్రం
- పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంగవికలాంగ జాతీయ సంస్థ
- భారతీయ సంజ్ఞ భాషల పరిశోదన కేంద్రం

● వీటి గురించి తెలుసుకోవచ్చు

- దివ్యాంగుల కోసం రవానా సదుపాయాలు...ఇతర సౌకర్యాల్లో రాయితీ
- దీన్‌దయాళ్ పునరావాస పథకం సద్వినియోగం
- విద్యార్థులకు ఉన్నత చదువులు,ఉద్యోగావకాశాల కోసం ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు
- జాతీయ ఉపకార వేతనాలు, ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలు
- విదేశాల్లో చదువుకోవాలనే వారికి అవకాశాలు
- ఉన్నత చదువుల కోసం అత్యున్నత ప్రమాణాల విద్యనందించేందుకు అందుబాటులో ఉన్న పథకాలు. వీటికి ఎవరెవరు అర్హులవుతారో ఆ వివరాలు ఉంటాయి. ఎలా దరఖాస్తు చేసుకోవాలో సూచనలు ఉంటాయి.


యాప్‌లో వివిధ రకరాల దివ్యాంగుల గురించి తెలిపే చిహ్నాలు

'చివరి ఆయకట్టుకు నీరు అందించాలి'

తిమ్మాపూర్, జనవరి 3: కరీంనగర్ నియోజకవర్గంలోని రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎల్ఎండీ నుంచి కాకతీయ కాలువ ద్వారా దిగువ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడానికి వచ్చిన మంత్రి ఈటల రాజేందర్‌ను ఎల్ఎండీలోని నీటిపారుదలశాఖ విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే కలిశారు. తమ నియోజకవర్గ రైతాంగానికి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరారు. తగు ప్రణాళిక సిద్ధం చేస్తామని మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు.


మంత్రిని అడుగుతున్న ఎమ్మెల్యే

వార్తలు

రూ.3 లక్షల గుట్కా పట్టివేత

● ఒకరి అరెస్టు

కరీంనగర్ క్రైం, జనవరి 3: కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం రాత్రి 3 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గుట్కాను పట్టుకున్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్ శివ థియేటర్ సమీపంలో గుట్కాస్టాక్‌ను తరలిస్తుండగా రోడ్డుపై పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు బుధవారం రాత్రి దాడిచేసి ఈ నిషేధిత గుట్కాను పట్టుకొని దొంతుల అక్షయ్ అనే నిందితుడిని అరెస్టు చేశారు. ఆదిలాబాద్ జిల్లా జన్నారం నుంచి జగిత్యాలకు, అక్కడి నుంచి కరీంనగర్‌కు గుట్కా సరఫరా జరిగినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసుల విచారణలో వెల్లడయింది. జన్నారానికి చెందిన శేఖర్ అనే వ్యాపారి 3 లక్షల విలువ చేసే గుట్కాను రాత్రి సమయంలో అక్షయ్‌కు సరఫరా చేసేందుకు అతడి ఇంటి సమీపంలో రోడ్డుపై అన్‌లోడ్ చేసి వెళ్లినట్లు తెలిసింది. శేఖర్ కోసం టాస్క్‌ఫోర్స్ అధికారులు గాలిస్తున్నారు. కరీంనగర్ రెండో ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళా అభ్యుదయవాది సావిత్రిభాయిపూలే..

● జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ


నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ

కరీంనగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సమాజంలో ఏ ఒక్కరు అభివృద్ధి సాధించాలన్నా కూడా విద్యనే ప్రధానమని గుర్తించి మహిళల సమగ్రాభివృద్ధికి విద్యారంగాన్ని విస్తరించేందుకు కృషి చేసిన మహిళాభ్యుదయురాలు సావిత్రిబాయి పూలే అని జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ తెలిపారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావుతో కలిసి జడ్పీ చైర్‌పర్సన్ సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ సావిత్రిభాయి కృషి వల్లే నేడు మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళ కూడా ఆమెను రౌండ్ ద క్లాక్ మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జడ్పీ సీఈవో పద్మజారాణి, జడ్పీ పర్యవేక్షకులు శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, కిషన్, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎందుకింత వివక్ష


వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారి

హుజూరాబాద్, జనవరి 3: కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి(నేషనల్ హైవే-563) విస్తరణ రైతులకు శాపంగా మారింది. రోడ్డు మధ్యలో నుంచి ఇరువైపులా భూసేకరణ చేయాల్సి ఉండగా, మిషన్ భగీరథ పైపులైన్లు వేస్తుండంతో ఒక వైపే భూమిని సేకరిస్తున్నారు. దీంతో రైతుల ఇళ్లతో పాటు విలువైన భూమిని కూడా కోల్పోతున్నారు. జగిత్యాల నుంచి వరంగల్ వరకు నేషనల్ హైవే కింద ఫోర్‌లెన్ విస్తరణ కోసం ఇటీవల సర్వే చేపట్టారు. రోడ్డుకు ఒకవైపే భూమిని సేకరించేందుకు మార్కింగ్ ఇచ్చారు. రోడ్డుకు మరో పక్క నుంచి మిషన్ భగీరథ పైప్‌లైన్లు వెళ్తుండడంతో భూ సేకరణ ఒకవైపే చేపట్టారు. శంకరపట్నం మండలం తాడికల్, హుజూరాబాద్ మండలం సింగాపూర్, తుమ్మనపల్లి, మందాడిపల్లి గ్రామాల్లో పూర్తిగా ఒకవైపే రోడ్డు పోతుండడంతో చాలా మంది ఇళ్లు కోల్పోతున్నారు. దీనిని ఆయా గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.

● మిషన్ భగీరథ పైప్‌లు ఉండడంతో

నేషనల్ హైవే అధికారులను అడగగా మిషన్ భగీరథ పైప్‌లైన్లు ఉన్నందున ఒకవైపే భూమిని సేకరిస్తున్నామని అంటున్నారు. ఒక్కొక్క రైతు పదిగుంటల నుంచి ఎకరం వరకు భూమిని కోల్పోతున్నారు. తాడికల్, సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాల ప్రజలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. రోడ్డు విస్తరణ ఇరువైపులా చేయాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు.


హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన బాధితులు (ఫైల్)

● పంట పొలాల మధ్యలోంచి బైపాస్ రోడ్

తాడికల్ గ్రామ శివారులో బైపాస్ రోడ్ నిర్మిస్తున్నారు. ఇది మొత్తం పంట పొలాల మధ్య నుంచే వెళ్తుండడంతో చాలా మంది రైతులు పొలాలు పోయే పరిస్థితి నెలకొంది. ఎస్సారెస్పీ ఆయకట్టు కింద రెండు పంటలు పండే భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా భూమిని సేకరించాలని రైతులు కోరుతున్నారు. దీనిపై నేషనల్ హైవే అధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

● ఎకరం భూమి, ఇల్లు పోతుంది

- పెండ్యాల నరేందర్‌రెడ్డి, రైతు, మందాడిపల్లి



రోడ్డు విస్తరణలో మా ఇల్లుతోపాటు ఎకరం భూమి పోతోంది. అధికారులు రోడ్డుకు ఇరువైపులా భూ సేకరణ చేపట్టాల్సిన ఉండగా ఒకేవైపు మార్కింగ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు రోడ్డు డిజైన్ మార్చి అందరికి న్యాయం చేయాలి.

● ఉపాధి కోల్పోతాం..

- మామిడాల చంద్రారెడ్డి, హోటల్ యజమాని, సింగాపూర్



ఉపాధి కోసం హోటల్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నా. రోడ్డు వెడల్పులో ఉన్న హోటల్‌తో పాటు ఇల్లు కూడా పోతుంది. బతుకుదెరువు కోల్పోతున్నాం. రోడ్డు విస్తరణ ఒకవైపు కాకుండా రోడ్డుమధ్య నుంచి ఇరువైపులా సమానంగా తీస్తే ఇల్లు కొంత మేర పోయిన మరికొంత ఉంటుంది.

● విలువైన భూములను కోల్పోతున్నాం

- భూపతి భాస్కర్, తుమ్మనపల్లి



రోడ్డు విస్తరణలో భాగంగా విలువైన భూములను కోల్పోతున్నాం. ప్రభుత్వం భూములు కోల్పోతున్న వారికి పది రేట్ల నష్టపరిహారం చెల్లించాలి. రోడ్డు విస్తరణతో చాలా మంది రోడ్డుపై పడుతున్నాం. ఇళ్లు కోల్పోతున్న వారికి పునరావాసం కల్పించాలి. వారికి న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలి.

వ్యాపారుల ఇష్టారాజ్యం..

కరీంనగర్ క్రైం, జనవరి 3: కరీంనగర్ ఆర్టీసి బస్టాండ్‌లో నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాల ధరలు మండుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, తూనికలు, కొలతల శాఖ అధికారులు సంయుక్తంగా బుధవారం ఆర్టీసి బస్టాండ్‌లోని దుకణాలపై దాడి చేశారు. బస్టాండ్‌లోని ఏడు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి అధిక ధరలకు విక్రయాలు సాగిస్తున్న వ్యాపారులకు 2 నుంచి 10 వేల వరకు జరిమానాను విధించారు. కరీంనగర్ బస్టాండ్‌లో 76 దుకాణాలు ఉన్నాయి. ఇందులో ఒక్కొక్కరి పేరిట రెండు మూడు దుకాణాలునడుస్తున్నాయి. ప్రస్తుతం బస్టాండ్‌లో ఉన్న వ్యాపారులంతా సిండికేట్‌గా మారి ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయాలు సాగిస్తున్నారు.


బస్టాండ్‌లో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ సీఐ, తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి

● రోజుకు 20 వేల మంది ప్రయాణికులు..

తెలంగాణలో రెండో అతిపెద్ద బస్టాండ్ కరీంనగర్‌కు పేరుంది. ఇక్కడ 36 ప్లాట్ ఫాంలు ఉన్నాయి. ప్రతిరోజూ 30 వేల మంది వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. పండుగల సమయంలో ఈ సంఖ్య రెట్టింపుగా ఉంటుంది. బస్టాండ్‌లో తాగునీటి నుంచి టీ, టిఫిన్, ఇతర ఆహారపదార్థాలు, వస్తువుల విక్రయాలతో లక్షల్లో లావాదేవీలు జరుగుతున్నాయి. ఒక్కో దుకాణంలో వేల రూపాయల వ్యాపారం జరుగుతుండగా 20 శాతం మేరకు అధిక ధరలతో విక్రయాలు సాగిస్తుండడంతో అక్రమ సంపాదన కూడా అధికంగానే ఉంటున్నది. ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయించిన సందర్భంలో ప్రయాణికులు ఫిర్యాదు చేస్తే తాము చర్యలు తీసుకుంటామని ఆర్టీసి అధికారులు చెబుతున్నారు. ప్రయాణంలో ఉన్న వారు సమయం లేకపోవడంతో ఫిర్యాదు చేయలేక పోతున్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న వ్యాపారులు ఎడాపెడా ధరలు పెంచి విక్రయాలు సాగిస్తున్నారు.

● ఏడు షాపులకు జరిమానా..

కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో వివిధ రకాల తినుబండారాలు, పానియాలు, ఇతర వస్తువులు అధిక ధరలకు విక్రయాలు సాగిస్తున్న షాహిద్ మోయినొద్దీన్‌కు చెందిన సిమ్రా కూల్ పాయింట్, నవీద్‌పాషాకు చెందిన రాయల్ కూల్ పాయింట్, కమలేష్‌కు చెందిన బేకరి, కర్రె కిరణ్‌కు చెందిన వెంకటరమణ కూల్ డ్రింక్స్ షాపుపై దాడి చేయగా ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయాలు సాగిస్తూ రెడ్ హాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ షాపుల నిర్వహకులు ఒక్కొక్కరికి 2 నుంచి 10 వేల వరకు జరిమానాను విధించారు.

● ఎంజెల్స్ స్పోర్ట్స్‌వేర్‌పై..

కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న ఎంజెల్స్ స్పోర్ట్స్‌వేర్‌పై కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, తూనికలు, కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహించి ఎలాంటి అనుమతులు లేకుండా షాపులో స్పోర్ట్స్ షూ, డ్రెస్‌లు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. భారీగా స్టాక్ పట్టుబడింది. ఈ షాపుకు వచ్చే మెటీరియల్ కూడా వివిధ రాష్ట్రాల నుంచి ఎలాంటి బిల్లు లేకుండా వస్తున్నట్లు అధికారుల విచారణలో స్పష్టమైంది. దీంతో కమర్షియల్‌టాక్స్ అధికారులకు సమాచారం అందించారు. అధిక ధరలకు విక్రయాలు సాగిస్తున్న ఎంజెల్స్ స్పోర్ట్స్‌వేర్‌పై కేసు నమోదు చేసిన తూనికలు, కొలతల శాఖ అధికారులు 25 వేల జరిమానాను విధించారు. అనంతరం కమర్షియల్ టాక్ అధికారులు స్పోర్ట్స్ షూ, డ్రెస్, ఇతర మెటీరియల్‌ను సీజ్ చేశారు.

● కల్పన హోటల్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడి

కల్పన హోటల్‌లో కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. హోటల్‌లో బిర్యాని, టిఫిన్, చెట్నీలలో తాళ్లు, కీటకాలు, పురుగులు వస్తున్నాయనే ఫిర్యాదుతో టాస్క్‌ఫోర్స్, ఫుడ్ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా దాడి చేశారు. ఈ సందర్భంగా హోటల్‌లోని వంటశాల, ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల తయారీలో తగిన పద్దతులు పాటించాలని, జాగ్రత్తలు తీసుకోవాలని, వంటగది శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు.. బుధవారం జరిపిన దాడుల్లో కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ సీఐలు ఎస్ శ్రీనివాసరావు, ఇ కిరణ్, ఎస్ఐలు నాగరాజు, తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి రత్నప్రభ, ఫుడ్ఇన్‌స్పెక్టర్ రాజేంద్రనాథ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది రాజశేఖర్, అనిల్, రమేష్, వసీం, నషీద్, సురేష్, శేఖర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో మరుగుదొడ్లు నిర్మించాలి

కరీంనగర్ టౌన్, జనవరి 3: నగరంలోని పెట్రోల్, డీజిల్ బంకుల్లో నిబంధనల మేరకు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, మరుగుదొడ్లు లేని బంకులను సీజ్ చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక హెచ్చరించారు. స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా బుధవారం ఆయన అదనపు కమిషనర్ గౌతమ్‌రెడ్డితో కలిసి నగరంలోని పలు పెట్రోల్ బంకులను తనిఖీచేశారు. ఈసందర్భంగా మరుగుదొడ్లు లేని బంక్ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులకు ఇబ్బందిలేకుండా సాగునీరు అందించాలి

» ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ రూరల్, జనవరి 3: రైతులకు ఇబ్బందిలేకుండా ఎస్సారెస్పీ అధికారులు సక్రమంగా సాగునీరు అందించాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం మండలంలోని మొగ్దుంపూర్ రైతు గ్రామానికి ఎస్సారెస్పీ ఉపకాలువ డీ 89 ద్వారా సాగు నీరు అందడం లేదని ఫిర్యాదుచేయడంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి డీ 89 కెనాల్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మధ్య నీటియుద్ధాలు రాకుండా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. డీ-89 నుంచి డీ 94 వరకు వారం రోజులు నీరు పంపిణీ చేయకుండా మూడు రోజులు టెలెంట్ వరకు పంపిణీ చేసి మిగితా 3 రోజులు పెద్దపల్లి జిల్లాలో వెళ్లే కాలువలకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేయాలని కోరారు. ఎస్సారెస్పీ కెనాల్ ఎగువ ప్రాంతాల రైతు నీటిని మోటార్ సహాయంతో దోచేస్తున్నారని దీంతో దిగువ ప్రాంతానికి నీరు అందడంలేదన్నారు. అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారుల సహాయం తీసుకోవాలని తెలిపారు. డీ-89 కెనాల్‌కు చివరి వరకు నీరు అందే వరకు ప్రధాన కాలువలో క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులు ఏఈ శ్రీనివాస్, నాయకులు తుల బాల య్య, మారుతి, రమేశ్, అంజిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రంగారెడ్డి, మల్లారెడ్డి, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.



మొగ్దుంపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

టీఆర్‌ఎస్‌ది ప్రజావ్యతిరేక పాలన...

» టీపీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్

కరీంనగర్ అర్బన్, జనవరి 3: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను సాగిస్తూ ప్రజలు, రైతులను అబద్దాల వాగ్దానాలతో మభ్యపెడుతోందని టీపీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్ విమర్శించారు. స్థానిక ఆర్ అండ్‌బి అతిథిగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రెండు నాల్కల ధోరణిని అవలంబిస్తున్నారన్నారు. విద్యావిధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. ప్రాజెక్టులు, ఆరోగ్య పథకాల విధానాల్లో లొసుగులున్నాయని విమర్శించారు. పత్తి రైతులకు నష్టపరిహారం, గిట్టుబాటు ధర, రుణ మాఫీ పూర్తిస్థాయిలో చేయాలని రైతుల న్యాయమైన హక్కుల కోసం డిమాండ్ చేస్తుంటే ప్రతిపక్షాలు రాజకీయాలతో రాద్ధాంతం చేస్తున్నారని టీఆర్ఎస్ వాఖ్యానించటం ఎంతవరకు సబబన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. కులవృత్తుల వారిని పేదవారిగానే ఉండాలని, తమదొర పాలనసాగాలని సీఎం కాంక్షిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా దోచుకుంటున్నదని, భవిష్యత్‌లో భూగర్భజలం అడుగంటి మానవమనుగడకే ప్రమాదంగా పరిణమిస్తుందన్నారు. ఓ విద్యుత్ ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే చేపట్టడంతో నేడు వి ద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఇందులో టీఆర్ఎస్ చేసిన గొప్ప ఏమీలేదన్నారు. దేశమంతటా విద్యుత్ ఉత్పాదన అధికంగా ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దిండిగాల మధు, బాశెట్టి కిషన్, దాసరి సత్యనారాయణ, వీరారెడ్డి, ఎలగందుల మునీందర్, నాగుల సతీష్, తాళ్ళపల్లి అంజయ్యగౌడ్, కటకం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్యాట రమేశ్

‘మార్చిలోగా ఇంటింటికీ నల్లా నీరు’

తిమ్మాపూర్, జనవరి 3: మిషన్ భగీరథ పథకం కింద మార్చిలోగా ఇంటింటికీ నల్లా నీరు, ఏడాదిలోగా కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. బుధవారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే పాల్గొని అనంతరం మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతనే రైతులకు వ్యవసాయానికి సాగునీరు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి ప్రాజెక్టులపై దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీపీ బూడిద ప్రేమలత, గ్రామసర్పంచ్ కనకయ్య, నాయకులు జోగిరెడ్డి, మాతంగి లక్ష్మన్, ఏకా నందం, ఎఈ తిరుపతి, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వార్తలు

ట్రినిటి అధ్యాపకురాలు శ్రీలతకు డాక్టరేట్

కరీంనగర్ రూరల్, జనవరి 3: మండలంలోని బొమ్మకల్ గ్రామం ట్రినిటి కళాశాల అధ్యాపకురాలు ఎ శ్రీలతకు కేయూ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారని కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. కాకతీయ యూనివర్సిటీ లా విభాగంలో ఇంప్లిమెన్టేషన్ ఆఫ్ లేబర్ వెల్ఫేర్ లెజిస్లేషన్ ఏ స్టడి విత్ స్పెషల్ రిఫరెన్, సింగరేణి కాలేజీస్ కంపెనీ లిమిటెడ్ కరీంనగర్ అనే అంశంపై పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంధానికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీలతను కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్, సంగశెట్టి అభినందించారు. ఈ కార్యక్రమంలోనాగేంద్రసింగ్,రాధాకృష్ణ, ప్రవీణ్‌కుమార్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



శ్రీలత

సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

కరీంనగర్ రూరల్, జనవరి 3 : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొగ్దుంపూర్ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచX తాళ్లపల్లి లక్ష్మీశ్రీనివాస్‌గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. విద్యతోనే పూర్తి అభివృద్ధి సాధిస్తామని జ్యోతిరావుపూలే మహిళా విద్యాభ్యాసానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రమేశ్, శేఖర్, పవన్, రమేశ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

● దుర్శేడ్ ప్రభుత్వ పాఠాలలో వారధి, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాంటెంకి జెయాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత లక్ష్యం పెట్టుకుని సాధించుకునేందుకు ముందుకెళ్లాలన్నారు. జీవితంలో ఎదురైన సమస్యలను మానసిక ధృడత్వంతో ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధురి, వారధి ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ రాజు, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కొత్తపల్లి, జనవరి 3: మండలంలోని నాగుల మల్యాల టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోదల నగేష్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోదాల రంజిత్, మల్యాల అనిల్, కట్ల సంజీవ్, మ్యాక సతీష్, కట్ల రమేష్, బోయిని రాకేష్, కట్కం తిరుపతి, నాంపెల్లి మధు, గొర్రె అజయ్, గొర్రె రమేష్, అసంపల్లి వినయ్ తదితరులు ఉన్నారు.

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	10.00
బెండకాయలు	40.00
పచ్చిమిర్చి	35.00
బీరకాయలు	60.00
కాకరకాయలు	45.00
ఉల్లిగడ్డ(తెల్లది)	40.00
క్యాబేజీ	40.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	50.00
కూర అలసంద	30.00
చిక్కుడు కాయలు	55.00
కాలిఫ్లవర్	50.00
క్యారెట్	55.00
గంగవాయిలికూర	20.00
పుల్లకంద	40.00
చామగడ్డ	45.00
పాలకూర	30.00
కొత్తిమీర	40.00
ములగ కాయ	110.00
బీట్‌రూట్	50.00
వెల్లులి	60.00
మటన్ (పొట్టేలు)	500.00

పప్పులు

శనగ పప్పు	60.00
కందిపప్పు	62.00
పెసరపప్పు	65.00
మినప పప్పు	73.00
గోధుమ పిండి	26.00
గోధుమ రవ్వ	30.00
అటుకులు	38.00
శనగ పిండి	80.00
చింతపండు	135.00
ఎల్లిగడ్డలు	60.00
అల్లం	55.00
చక్కెర	36.00

బియ్యం ధరలు (క్వింటాలుకు రూ.)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	3800	3400
హెచ్ఎంటి	4400	3600
స్వర్ణమసూరి	2800	2400
జైశ్రీరాం	4800	3900



-గణేష్‌నగర్

సినిమా

శివ	మిడిల్ క్లాస్ అబ్బాయి
వెంకటేశ్వర	ఒక్క క్షణం
రాజా డీలక్స్	కుటుంబ కథా చిత్రం
సాయికృష్ణ	10
తీరందాజ్	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీ తిరుమల	టైగర్ జిందాహై (హి)
మమత	హలో
వెంకటసాయి	2 కంట్రీస్

ప్రతిమ మల్టిప్లెక్స్

స్క్రీన్-1: ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి (తె): 11ఉ, 1.45మ, 7.30రా, 10.15రా, టైగర్ జిందాహై (హి): 4.30సా,
స్క్రీన్-2: ఒక్క క్షణం (తె): 11.10ఉ, 2 కంట్రీస్ (తె): 2.10మ, హలో (తె): 5.10సా, 7.45రా, టైగర్ జిందాహై (హి): 10.30రా.

-గణేష్‌నగర్

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	110.00	116.00
విత్‌స్కిన్	160.00	166.00
స్కిన్‌లెస్	190.00	200.00
బోన్‌లెస్	460.00	480.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	420.00
రిటైల్	(100)	480.00

-గణేష్‌నగర్

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బంగారం ధరలు

బంగారం

(24క్యారెట్లు): 30,770

(22క్యారెట్లు): 28,190

వెండి(కిలో) : 40,100

-గణేష్‌నగర్

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789
వసుంధర(భారత్)	2259599	9440156781

ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

చొప్పదండి

చొప్పదండి - గంగాధర - రామడుగు

ఆంధ్రజ్యోతి 17*

కరీంనగర్ • గురువారం 4 జనవరి 2018

www.andhrajyothy.com

వెదురుగట్టులో గ్రామ సందర్శన

చొప్పదండి, జనవరి 3: సీపీ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వెదురుగట్టులో పోలీసులు గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేశ్ గ్రామస్థులతో మాట్లాడారు. నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలో సమస్యలపై సీఐ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, సర్పంచ్ పంతంగి ప్రభాకర్, ఎంపీటీసీ శ్యాంకుమార్, గుడిపాటి వెంకటరమణారెడ్డి, పాల్గొన్నారు.

సామాజిక సంస్కృతి విప్లవకారిని

- సావిత్రిబాయి పూలే జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి
- ప్రొఫెసర్ డాక్టర్ సూరపల్లి సుజాత

రామడుగు, జనవరి 3: ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన సామాజిక, సంస్కృతిక విప్లవకారిని అయిన సావిత్రిబాయిపూలే జీవన విధానాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని శాతవాహన యునివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ సురపల్లి సుజాత అన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట ప్రగతి డీగ్రీ కళశాలలో డీవీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనం గా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ దేశంలో నే మొట్టమొదటి ఉపాధ్యాయురాయులైనా సావిత్రిబాయి మహిళకు చదువునేర్పించుటకు ఎన్నో సమస్యలను ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగారన్నారు. చొప్పదండి సీఐ సీహెచ్ రమేష్‌బాబు మాట్లాడుతూ సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కనుకం వంశీ మాట్లాడారు. ఈసందర్భంగా పూలే చిత్ర పటానికి అతిథులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి డీవీఎస్ జిల్లా ఇన్‌చార్జి రేణికుంట బాపురాజు అధ్యక్షత వహించగా ఎస్ఐ నరేష్‌రెడ్డి, డీవీఎస్ రాష్ట్ర అ ధ్యక్షుడు కనుకంవంశీ, ఎస్సీ ఎస్సీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తడగొండ సత్యరాజ్‌వర్మ, ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్ రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, లంక మల్లేశం, వినోద్, సురేష్‌లు పాల్గొన్నారు.

చొప్పదండిలో...

చొప్పదండి: సావిత్రిబాయి పూలే జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. చొప్పదండిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలకు సీఐ రమేశ్ హాజరై సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు పెదెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మంగలపల్లిలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిజిలి కనుకయ్య, ఉపాధ్యాయులు జయంతిని ఘనంగా నిర్వహించారు.దేశాయ్‌పేటలో తెలంగాణ జా గృతి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు.ఈకార్యక్రమంలోనియోజకవర్గ కన్వీనర్ మ్యాకల తిరుపతి, పచ్చిమట్ల తిరుపతి, పిట్టల సత్యం, పాల్గొన్నారు. నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ మంగతాయారుతో పాటు ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.మండలంలోని రాగంపేట జడ్పీ హైస్కూల్, చొప్పదండి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో స్వారోస్ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు.



మాట్లాడుతున్న సీఐ రమేష్‌బాబు


మంగలపల్లి ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయికి నివాళులు

గంగాధరలో...

గంగాధర: గంగాధర చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహంవద్ద సావిత్రిబాయిపూలే జయంతిని దళిత సంఘాల నాయకులుఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎస్సై స్వరూప్‌రాజ్, బూర్గుపల్లి వివేకవర్ధిని పాఠశాల ఆవరణలో టీఆర్ఎస్ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకె రవిశంకర్, దళిత సంఘాల నాయకులుపూలమాలలు వేసినివాళులు అర్పించారు. అదే విధంగా కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో బీ ఎస్పీ జిల్లా ఇన్‌చార్జి నల్లాల రాజేందర్, మండలశాఖ అధ్యక్షుడు మధు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. బూర్గుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ద్యావ శ్రీనివాస్, సంజీవ్, చిలుముల రాజయ్య, స్వామి, మల్లయ్య, కనుకయ్య, ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక, సంస్కృతిక విప్లవకారిని, దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలు గంగాధర మండల కేంద్రంలో బుధవారం స్వేరోస్, డీవీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ స్వరూప్ రాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో స్వేరోస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కొలెపాక వినోద్, మండల అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, డీవీఎస్ మండల అధ్యక్షు డు పొత్తూరి సురేష్, అంజయ్య పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

గంగాధర, జనవరి 3: మండలంలోని కురిక్యాల, కొండన్నపల్లి గ్రామాల, బొమ్మలమ్మ గుట్ట ముందు నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేయడంపైహర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే శోభ ఫ్లెక్సీ టీఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం చేశారు. కురిక్యాల ప్రధాన రహదారి, బొమ్మలమ్మగుట్ట ముందు నుంచి న్యాల కొండన్నపల్లి శివారులోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల, మోడల్ స్కూల్ నుంచి పందికుంట వరకు బీటీరోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ 2 కోట్ల 77లక్షల నిధులు విడుదల చేసింది. రోడ్డు నిర్మాణం చేపట్టడానికి వీలుగా నిధుల విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే శోభ, మంత్రులు, సీఎం ఫ్లెక్సీకి ఎంపీపీ దూలం బాలగౌడ్, సర్పంచ్‌లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ రేండ్ల పద్మ,కిరణ్, కురిక్యాల సర్పంచ్ భూమాగౌడ్, మాజీ జడ్పీటీసీ సత్తు కనుకయ్య, టీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, మాజీ సర్పంచ్‌లు రేండ్ల రాజిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు ఉప్పుల గంగాధర్, అశోక్ పాల్గొన్నారు.


ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

'స్వరాష్ట్రం కోసం అన్ని వర్గాలు ఉద్యమంలో పాల్గొన్నాయ్'

తిమ్మాపూర్, జనవరి 3: తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని కులాలు, పార్టీలు కలిసి ఉద్యమం చేశాయని, దానిఫలితంగానే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గూడ కనకయ్య అన్నారు. ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం మాల, మాదిగలకు మాత్రం ఎలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదన్నారు. మాదిగ సోదరులకు కుల వృత్తి డప్పు కొట్టుకొని జీవిస్తున్నారన్నారు. కావున ప్రభుత్వం మాల, మాదిగలపై దృష్టిపెట్టి డప్పుకొట్టే మాదిగ సోదరులకు నెలకు మూడు వేల రూపాయలు,ఎస్సీ నిరుద్యోగయువతీ, యువకులకు స్టైఫండ్‌తోపాటు మాలల్లో బీద వారిని గుర్తించి వారికి కూడా నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్‌తో గెలిచిన నాయకులు మాల, మాదిగలను మరిచి విలాసవంతమైన జీవితం దొరలమనుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మాల, మాదిగల ప్రభావం తప్పక ఉంటుందని ఇప్పటికైనా జీవనభృతిని కల్పించాలని కోరుతున్నామన్నారు.

సీసీ కెమెరాల కోసం గ్రామస్థుల విరాళం

చొప్పదండి, జనవరి 3: చొప్పదండిలోని మర్లవాడ ప్రాంతంలోని దాబాల యజమానులు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం 70 వేల విరాళాన్ని అందజేశారు. చొప్పదండి పోలీసుస్టేషన్‌లో సీఐ రమేశ్, ఎస్ఐ చంద్రశేఖర్‌లకు 70 వేల రూపాయల చెక్కును అందజేశారు. నేను సైతం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి దాబా ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.


విరాళాన్ని అందజేస్తున్న దాబా నిర్వాహకులు

ఎంపీటీసీల ఎన్నికల ప్రచారం షురూ..

- పట్టు కోసం సామాజిక వర్గాలతో మంతనాలు

గంగాధర, జనవరి 3: మండలంలోని ఆచంపల్లి, గంగాధర గ్రామాల్లో ఏర్పడిన రెండు ఎంపీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, వారి అనుచర వర్గాలు ప్రచార పర్వాన్ని మొదలెట్టారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 2వరకు నామినేషన్ల స్వీకరణ పూర్తి కాగా, ఇంకా నామినేషన్ల ఉపసంహరణ, పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాల వెల్లడి 6వ తేదీన పూర్తవుతుంది. కాని నామినేషన్లు వేసిన అభ్యర్థులు, వారి పక్షాన ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అభ్యర్థుల తుది జాబితాల ప్రకటన వెల్లడించక ముందే తమ ప్రచారాన్ని షురూ చేశారు. గంగాధర ఎంపీటీసీగా కొనసాగుతూ అకాల మరణం చెందిన పెరుక మల్లారెడ్డి తనయుడు పెరుక శ్రవన్‌కుమార్ బీజేపీ పక్షాన నామినేషన్ వేసి పోటీలో నిలవగా, టీఆర్ఎస్ పక్షాన మడ్లపల్లి శ్రీనివాస్ పోటీలో నిలిచారు. అదేవిధంగా ఆచంపల్లిలో ఎంపీటీసీగా కొనసాగుతూ మరణించిన కుటుంబ సభ్యులు ఎవరు పోటీలో నిలవకపోగా, ఆచంపల్లికి చెందినమాజీ సర్పంచ్ పురుమల్ల మనోహర్ (కాంగ్రెస్) పక్షాన పోటీలో నిలవగా, టీఆర్ఎస్ తరపున పర్నెరాంరెడ్డి, టీడీపీ నుండి ఎన్ సత్తయ్య స్వతంత్రంగా కెలక్మయ్య, ఆర్ రాజశేఖర్ నామినేషన్లు దాఖలు చేసి ప్రచారా నికి తెర లేపారు.గంగాధర ఎంపీటీసీ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీఆర్ఎస్, బీజేపీ నేతలు కుల సంఘాల మద్దతును కూడగట్టుకునే పనిలో నిమగ్నం అయ్యాయి. ఆచంపల్లిలోనూ ఇదే పరిస్థితులు నెలకొన్నాయి.

బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థికి టీడీపీ మద్ధతు

గంగాధర ఎంపీటీసీ స్థానానికి బీజేపీ పక్షాన నామినేషన్ దాఖలు చేసిన పెరుక శ్రవన్‌కుమార్‌కు టీడీపీ పక్షాన తమ మద్ధతు ప్రకటిస్తున్నామని ఆపార్టీ మండలశాఖ అధ్యక్షుడు మల్యాపురం రాజేశం ప్రకటించారు.

సంక్షిప్తంగా..

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

రామడుగు, జనవరి 3: మండలంలోని రెండు గ్రామాల్లో బుధవారం పశువైద్యుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు ఈసందర్భంగా గోలిరామయ్యపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉప్పు రాధమ్మ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

రామడుగు, జనవరి 3: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేసినందుకు ఆసంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండల అధ్యక్షుడు తడగొండ శంకర్ ఆధ్వర్యంలో నాయకులు నల్లబ్యాడ్జీలను ధరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ ముబీన్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో చిలుములరాజయ్య,నమిలికొండ ప్రభాకర్, శనిగరపు హన్మయ్య, త్రినాథ్ వర్మ, ఇమ్మానుయేలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

గోలిరామయ్యపల్లిలో గ్రామసభ

రామడుగు, జనవరి 3: మండలంలోని గోలిరామయ్యపల్లిలో బుధవారం సర్పంచ్ ఉప్పు రాధమ్మ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో చేపట్టనున్న పనులకు సంబంధించిన తీర్మాణాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తిని మునయ్య, అంజనీప్రసాద్‌లు పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలి

రామడుగు, జనవరి 3: మండలంలోని గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్యులను నియమించాలని జిల్లా కలెక్టర్‌కు టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అమిరిసెట్టి సుధాకర్, బండ అజయ్‌రెడ్డి, యామ కిశోర్, నేరెల్ల వెంకటేశం, కొలిపాక కమలాకర్‌లు పాల్గొన్నారు..

చొప్పదండి ఎంపీడీవోగా కల్పన

చొప్పదండి, జనవరి 3: చొప్పదండి ఎంపీడీవోగా జి కల్పన నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఈవోపీఆర్‌డీ అన్వర్ హుస్సేన్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా కొనసాగగా, కల్పనను ఇక్కడికి బదిలీ చేశారు. గ్రూప్-1 ద్వారా ఎంపీడీవోగా ఎంపికైన కల్పనకు మొదటి పోస్టింగ్‌గా చొప్పదండిలో నియమించారు. అన్వర్‌హుస్సేన్ తిరిగి ఈవోపీఆర్‌డీగా నియమితులయ్యారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే చర్యలు

శంకరపట్నం, జనవరి 3: బహిరంగ ప్రదేశాలలో మద్యంతాగితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎల్లయ్యగౌడ్ అన్నారు. బుధవారం ఆయన కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు.బాధితులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.యువకులు లైసెన్స్ పొంది వాహనాలను నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. సీసీ కెమెరాలతో దొంగతనాలను కూడా అరికట్టావచ్చాన్నారు. గ్రామాల నుంచి ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుథియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాష్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

నోటిఫికేషన్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్


న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

Describe Darwin's theory of evolution

Heredity

1. **What is a gene?**

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. **What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.**

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. **What is a sex chromosome?**

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. **Define 'evolution'. Describe Darwin's theory of evolution.**

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. **'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.**

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. **Define variation in relation to a species. Why is variation beneficial to the species?**



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. **Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.**

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. **What are fossils? What do they tell us about the process of evolution?**

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.


9. **Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?**

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. **The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.**

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. **Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.**



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to off-spring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. **Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?**

A. Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. **With the help of suitable examples explain natural selection.**

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. **How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?**

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. **What evidence do we have for the origin of life from inanimate matter?**

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. **Explain the terms: (i) Speciation (ii) Natural selection**

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. **Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils**

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

పోలీసులు పునరాకృతిని పొందాలి

» సీపీ వీబీ కమలాసన్ రెడ్డి

కరీంనగర్ క్రైం, జనవరి 3 : సంపూర్ణ ఆరోగ్యం కోసం పోలీసులు పునరాకృతిని పొందాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి అన్నారు. జీవనవిధానంలో వచ్చిన మార్పులతో కోల్పోయిన పునరాకృతిని తిరిగి పొందేందుకు పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు. స్థూలకాయం, అధిక బరువు, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో ఉంచుకునేందుకు పునరాకృతి పేరిట నెలరోజులపాటు నిర్వహించనున్న యోగాను బుధవారం కమిషనరేట్ కేంద్రంలోని దివంగత జాన్‌విల్సన్ స్మారక ఓపెన్ ఎయిర్ థియేటర్ ఆవరణలో పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార నియమాలను పాటించకపోవటం వల్లనే వివిధ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. గతంలో రెండు విడతలుగా నిర్వహించిన శిబిరాల ద్వారా సత్ఫలితాలు వచ్చాయని, అనేకమంది ఐదు నుండి 15 కిలోల బరువుతగ్గారని తెలిపారు, మీడియా ప్రతినిధులు, న్యాయవాదులు కూడా శిబిరంలో పాల్గొననున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు స్వరూపాచారి, మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి వైద్యులు అమరేశ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ(పరిపాలన) ఎస్ శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషారాణి, సిఐలు టి మహేశ్‌గౌడ్, జి విజయ్‌కుమార్, ఎస్ సదానందం, ఆర్‌ఐలు మల్లేశం, చంద్రశేఖర్, పోలీసు అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు ఎంసురేందర్, సభ్యులు పండరి, మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఏవో కిరణ్, ఆరోగ్య భద్రత కో-ఆర్డినేటర్ వంశీకృష్ణ, పలువురు పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి

అమ్మ అనుగ్రహం ఉంటే అన్నీ ఉన్నట్లే..

కరీంనగర్ కల్చరల్, జనవరి 3: సృష్టి కారకుడైన పరమాత్మతో పాటు కారకురాలైన లక్ష్మీదేవి అమ్మ అనుగ్రహంఉంటే అన్నీ ఉన్నట్లేనని జ్యోతిషవాస్తు ఆగమశాస్త్ర పండితుడు నమిలకొండ రమణాచార్య స్వామి అన్నా రు. గణేశ్‌నగర్‌లోని శ్రీనిలయంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనాల్లో భాగంగా బుధవారం గోదాదేవి విశిష్టత, పాశురాల పరమార్థాన్ని వివరించారు. భగవంతుని ఆరాధనలో కేవలం స్వామిని ఆరాధించకుండా అమ్మతో కూడిన స్వామిని పూజిస్తే ఎంతో శుభం చేకూరుతుందని చెప్పారు. ఆదర్శ జీవన విధానానికి ఆండాళ్ మాత నిదర్శనమన్నారు. ప్రతిరోజూ ప్రవచనంతో కూడిన పాశురాన్ని నేర్పిస్తున్నారు. పలువురు మహిళలు మాట్లాడుతూ తిరుప్పావై తమిళంలో ఉండటం మూలాన కఠినంగా ఉంటుందని భావించామని కానీ గోష్టికి వచ్చాక తేలికగా నేర్చుకోగలుగుతున్నామన్నారు. కార్యక్రమంలో మహిళలు, వికాస తరంగిణి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రవచనాన్ని వినిపిస్తున్న రమణాచార్య స్వామి